


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

## 'యువగళం'కు 100 రోజులు

## 'జనని' తో జనహృదయ విజేత




బుడిబుడి అడుగులు వేసేటప్పుడు తడబడకుండా అమ్మ చేయి పట్టుకుంది. వడివడిగా అడుగులు వేసేటప్పుడు తల్లి ప్రేమ నడవడిక నేర్పింది. ప్రజలకు అండగా టీడీపీ జెండా పట్టి పాదయాత్ర చేస్తుంటే నా వెంటే నడిచింది.పాదయాత్రలో భుజం తట్టి నా వెంటే నడిచిన మాతృమూర్తికి పాదాభివందనం.

- నారా లోకేష్



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



## 'యువగళం'కు 100 రోజులు

# సంస్కారం అంటే ఇదీ..





# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

ఒక్క ఆనకట్ట తో ప్రజల తలరాత మార్చవచ్చని సర్ ఆర్థర్ కాటన్ నిరూపించారు. పోలవరం పనులను 72 శాతం పూర్తి చేసామంటే అందుకు కాటన్ మహాశయుడే స్ఫూర్తి. అయిదేళ్లలో 62 ప్రాజెక్టులు చేపట్టి 23 పూర్తి చేయగలిగాము. సర్ ఆర్థర్ కాటన్ జయంతి సందర్భంగా నివాళులు.

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

# యువగళం పాదయాత్రకు వంద రోజులు



**సంఘీభావంగా నందమూరి, నారా కుటుంబాలు**

**అందరివాడైన కుమారుడితో కలిసి భువనేశ్వరి అడుగులు**

**అపూర్వ దృశ్యాన్ని చూసేందుకు పోటెత్తిన జనవాహిని**

**అభిమానుల ఉత్సాహం నినాదాల హోరుతో జాతరను తలపించిన యువగళం**

**మోతుకూరు వద్ద పైలాన్ ఆవిష్కరణ,**

**వంద మొక్కలు నాటిన టిడిపి నాయకులు**

**టిటిడిపి నాయకుల సంఘీభావం**

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జరుపుతున్న యువగళం పాదయాత్ర నూరవ రోజుకు చేరుకున్న సందర్భంగా సోమవారం అపూర్వ దృశ్యం ఆవిష్కృతం అయింది. తెలుగుజాతికి వైభవప్రాభవాలు, వెలుగును ప్రసాదించిన నందమూరి, నారా కుటుంబాలకు చెందిన వారంతా పాదయాత్ర ప్రాంతానికి తరలివచ్చి లోకేష్ కు సంఘీభావం ప్రకటించారు.ఎన్టీఆర్ స్ఫూర్తికి, చంద్రబాబు ఆశయాలకు నిదర్శనంగా ఈ సంఘటన నిలిచింది. ఒక ముఖ్యమంత్రి తనయుగా, మరో ముఖ్యమంత్రి భార్యగా వున్న నారా లోకేష్ మాతృమూర్తి నారా భువనేశ్వరి తొలిసారి బహిరంగంగా పాదయాత్రలో పాల్గొనటం విశేషం. యువగళం పాదయాత్రతో అందరివాడుగా మారిన కుమారుడిని భువనేశ్వరి ఆశీర్వదించి అక్కున చేర్చుకున్నారు. జనహృదయ విజేతగా నిలిచిన కుమారునితో కలిసి పాదయాత్రలో పాల్గొన్నారు. మాతృత్వదినోత్సవ సందర్భంగా ఆదివారం సాయంత్రమే తన కుమారునివద్దకు వెళ్ళిన భువనేశ్వరి అందర్నీ సంభ్రమాశ్చర్యాలలో ముంచెత్తారు. యువగళం నూరవ రోజుకు చేరుకున్న సందర్భంగా సోమవారం నాడు నందమూరి, నారా కుటుంబ సభ్యులు, లోకేష్ చిన్ననాటి స్నేహితులు పలువురు పాదయాత్రలో (2లో)




**యువగళం నూరవ రోజుకు సంఘీభావంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో పాదయాత్రలు**

వివరాలు .. లోపలి పేజీల్లో



ఈ కొత్త నిర్ణయంతోనైనా ప్రతిపక్షం పని సఫా అవ్వాలి.

## చెంచుల కోసం ప్రత్యేక ఉపాధి పథకాలు అమలుచేస్తాం

నారా లోకేష్ వెల్లడి

- అడవుల్లో స్వేచ్ఛగా ఫలసాయాన్ని పొందే హక్కు కల్పిస్తాం
- గిరిజన ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తాం
- ఎకో టూరిజంతో గిరిజనుల ఉపాధి మెరుగుపరుస్తాం
- అధికారంలోకి వచ్చిన ఏడాదిలో చెంచులకు పక్కా ఇళ్లు
- చెంచులతో ముఖాముఖిలో యువనేత నారా లోకేష్



టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే చెంచుల కోసం ప్రత్యేక ఉపాధి హామీ పథకం అమలు (IIIలో)

చైతన్యరథం

https://www.telugudesam.org/



నారా లోకేష్ చేపట్టిన యువగళం పాధయాత్రకు 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో ఘనంగా సంఘీభావ యాత్రలు

-భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ

# నారా లోకేష్ పాదయాత్రకు సంఘీభావ పాదయాత్రలు

తెలుగుదేశం
జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్
యువ గళం పాదయాత్ర 100 రోజులు పూర్తి
చేసుకున్న సందర్భంగా సోమవారం రాష్ట్రంలోని 175
నియోజకవర్గాలలో పార్టీ నాయకులు,శ్రేణులు
పాదయాత్రలు నిర్వహించి సంఘీభావం
ప్రకటించారు.

## "యువగళం - జనగళం"

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువ నాయకులు నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 100వ రోజుకు చేరుకున్న సందర్భంగా శృంగవరపుకోట నియోజకవర్గ ఇంఛార్జ్, మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ఆధ్వర్యంలో "యువగళం - జనగళం" అనే నినాదంతో శృంగవరపుకోట నియోజకవర్గం పరిధిలో ఉన్న కొత్తవలస మండలం, చింతలపాలెం గ్రామం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి. ఆనంతరం శాంతియుతంగా ప్రారంభమైన యువగళం 100 రోజుల సంఘీభావ పాదయాత్రను తాడివానిపాలెం, దేశపాత్రువానిపాలెం, మంగళపాలెం గ్రామాల మీదుగా కొత్తవలస గ్రామం మూడు రోడ్ల జంక్షన్ వరకు సుమారు 10 కిలోమీటర్ల మేర




యువగళానికి సంఘీభావంగా పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గీతం యూనివర్సిటీ చైర్మన్ మతుకుమిల్లి. భరత్ తదితరులు సంఘీభావ పాదయాత్రలో పాల్గొన్నారు.



**శ్రీకాకుళం జిల్లా టెక్కలిలో**

నారా లోకేష్ యువగళం పాదయాత్ర 100వ రోజు సందర్భంగా శ్రీకాకుళం జిల్లా టెక్కలిలో భారీ ఎత్తున యువగళం సంఘీభావ యాత్ర నిర్వహించారు.

**చీపురుపల్లి నియోజకవర్గంలో**

మాజీమంత్రి కిమిడి మృణాళిని ఆధ్వర్యంలో నారా లోకేష్ 100 రోజుల పాదయాత్రకు సంఘీభావంగా యువగళం పాదయాత్ర నిర్వహించారు.





**రాజాం నియోజకవర్గంలో**

మాజీమంత్రి కొండ్రు మురళీ మోహన్ ఆధ్వర్యంలో నారా లోకేష్ 100 రోజుల పాదయాత్రకు సంఘీభావం యువగళం పాదయాత్ర నిర్వహించారు.



**ఎచ్చెర్ల నియోజకవర్గంలో**

నారా లోకేష్ యువగళం 100 రోజుల పాదయాత్రకు సంఘీభావంగా పొలిట్ బ్యూరో సభ్యులు కిమిడి కళా వెంకట్రావు ఆధ్వర్యంలో సంఘీభావ పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్ నాయుడు, ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



**బొబ్బిలి నియోజకవర్గం**

యువగళం పాదయాత్రకు సంఘీభావంగా బొబ్బిలి పురవీధుల్లో పాదయాత్ర చేస్తున్న మాజీ మంత్రి ఆర్‌విఎస్‌కే రంగారావు (సుజయనాయన), మాజీ శాసనసభ్యులు తెంటు.లక్ష్మం నాయుడు, బొబ్బిలి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఆర్‌విఎస్‌కే రంగారావు (బేబినాయన) పాదయాత్ర నిర్వహించారు.




పాతపట్నం నియోజకవర్గంలో



**విజయనగరం నియోజకవర్గంలో**

పొలిట్ బ్యూరో సభ్యులు పూసపాటి అశోక్ గజపతి రాజు ఆధ్వర్యంలో నారా లోకేష్ 100 రోజుల పాదయాత్ర కు సంఘీభావం యాత్ర



యువగళం పాదయాత్ర 100వ రోజుకు చేరుకున్న సందర్భంగా నారా లోకేష్‌కు సంఘీభావంగా విశాఖ తూర్పు నియోజకవర్గంలో ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు పాదయాత్ర నిర్వహించారు.



గజపతినగరం నియోజకవర్గంలో

గజపతినగరం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కొండపల్లి అప్పలనాయుడు ఆధ్వర్యంలో నారా లోకేష్ 100 రోజుల పాదయాత్ర కు సంఘీభావంగా యువగళం పాదయాత్ర నిర్వహించారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/



అధికార వైసిపికి గుండెల్లో దడ పుట్టిస్తూ యువతకు స్ఫూర్తినిస్తు, ప్రజా సమస్యలపై గళమెత్తుతూ రాష్ట్రవ్యాప్తంగా యువగళం పాదయాత్ర ప్రారంభించారు

- ప్రత్తిపాటి పుల్ల రావు, మాజీ మంత్రి

# 'యువగళం'కు సంఘీభావ పాదయాత్రలు

**తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువ గళం పాదయాత్ర 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం రాష్ట్రంలోని 175 నియోజకవర్గాలలో పార్టీ నాయకులు,శ్రేణులు పాదయాత్రలు నిర్వహించి సంఘీభావం ప్రకటించారు.**



**పోలవరం నియోజకవర్గంలో**

తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర 100 రోజులు పూర్తయిన సందర్భంగా పాదయాత్రకు సంఘీభావంగా పోలవరం నియోజకవర్గం కన్వీనర్ బొరగం శ్రీనివాసులు ఆధ్వర్యంలో కొయ్యలగుడెం మండలం. కొయ్యలగూడెం టౌన్ లోని సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం టిడిపి వ్యవస్థాపకులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి దిప్పకాయలపాడు వరకు పాదయాత్ర నిర్వహించారు.



కాకినాడ రూరల్ నియోజకవర్గంలో

కాకినాడ రూరల్ నియోజకవర్గం పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణ మూర్తి ఆధ్వర్యంలో నారా లోకేష్ యువగళం పాదయాత్ర 100 రోజులు పూర్తి అయినా సందర్భంగా సంఘిభావ యాత్ర నిర్వహించారు.



ఉంగుటూరు నియోజకవర్గంలో

ప్రజల మనస్సులు గెలుచుకుని విశేష ప్రజాదరణతో నారా లోకేష్ యువగళం పాదయాత్ర 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ఏలురు జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు టిడిపి నాయకులు పాదయాత్రకు సంఘీభావంగా బువనపల్లి గ్రామం నుంచి గణపవరం గ్రామం మీదుగా సరిపల్లి గ్రామం వరకు పాదయాత్ర నిర్వహించారు.



**కాకినాడ జిల్లా జగ్గంపేటలో**

యువగళం పాదయాత్ర చేపట్టి 100 రోజులు పూర్తి అయినా సందర్భంగా జగ్గంపేట రావులమ్మ తల్లి ఆలయం వద్ద నుండి తాళ్లూరు జియ్యన్న ఆలయం వద్ద వరకు జ్యోతుల నెహ్రూ లోకేష్ పాదయాత్రకు సంఘీభావంగా 6 కిలోమీటర్లు పాదయాత్రను పార్టీ నాయకులతో కలిసి నిర్వహించారు.



యువగళం పాద యాత్ర 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా నూజవీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన.వెంకటేశ్వర రావు సంఘీభావ పాదయాత్ర నిర్వహించారు.



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర 100 రోజులకు చేరుకున్న సందర్భంగా పోలవరం నియోజకవర్గం కన్వీనర్ బొరగం శ్రీనివాసులు ఆధ్వర్యంలో కొయ్యలగూడెం టౌన్ లోని సబ్రమనేస్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పాదయాత్ర ప్రారంభించారు.



నారా లోకేష్ యువగళం పాదయాత్ర 100 రోజుల పండగ ముందుగా ఫౌండేషన్ అధ్యక్షులు మండపాక సుబ్బు కేక్ కట్ చేసి అన్నా ఎన్టీఆర్ జనార్దన్ క్యారెజీలో పేదలకు,భోజన పొట్లాలు పంపిణీ నిర్వహించారు.

## చంద్రబాబు పర్యటన ఏర్పాట్లును పరిశీలించిన ప్రోగ్రామింగ్ కమిటీ

మంగళగిరి టీడిపి కార్యాలయం నుండి వచ్చిన ప్రోగ్రామింగ్ కమిటీ పర్యవేక్షకులు లిశృంగవరపుకోట నియోజకవర్గం ఇంఛార్జ్, మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి పర్యవేక్షణలోలి శృంగవరపుకోట నియోజకవర్గంలో మే 18 తేదీన జరగబోయే ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం గురించి సమావేశమై అడిగితెలుసుకున్నారు. అంతేకాకుండా ప్రధానంగా చంద్రబాబు బహిరంగ సభా ప్రాంగణం యొక్క స్థలము, కొత్తూరు శివాలయం నుండి దేవి గుడి వరకు రోడ్ షో రూట్ మ్యాప్, చంద్రబాబు రాత్రి బస చేసే శిరికి గ్రీన్ సిటీ లో ఉన్న రూమ్ పెసిలిటీ, ట్రాఫిక్, పోలీస్ భద్రతా నియంత్రణా చర్యలు వంటి వివిధ అంశాల మీద మరోమారు చర్చించారు. అనంతరము శృంగవరపుకోట నియోజకవర్గం ఇంఛార్జ్, మాజీ ఎమ్మెల్యే కోళ్ల



లలిత కుమారి సమక్షంలో వాటినంటిని దగ్గర ఉండి పరిశీలించారు. ప్రోగ్రామింగ్ కమిటీ పర్యవేక్షకులతో పాటుగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్, రాబిన్ శర్మ టీమ్, శృంగవరపుకోట మండలం పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

అమరావతి

చైతన్యరథం

https://www.telugudesam.org/



"జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి బీసీల సంక్షేమ పథకాలను నిలిపివేశారు. కార్పొరేషన్ చైర్మన్ల ద్వారా బీసీలను ఉద్ధరిస్తున్నానంటూ ఏమీ చేయకుండా వారిని ఉత్సవ విగ్రహాలు చేసి బీసీల పొట్ట కొట్టారు."

– కొల్లు రవీంద్ర, రాష్ట్ర బీసీ సెల్ ఫెడరేషన్ అధ్యక్షులు

# 'యువగళం'కు సంఘీభావ పాదయాత్రలు

తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం రాష్ట్రంలోని 175 నియోజకవర్గాలలో పార్టీ నాయకులు,శ్రేణులు పాదయాత్రలు నిర్వహించి సంఘీభావం ప్రకటించారు.



గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర(నాని) ఆధ్వర్యంలో నగరంపాలెం మూడుబొమ్మల సెంటర్ నుండి సాయిబాబా రోడ్ ఎన్టీఆర్ విగ్రహం వరకు 7 కిలోమీటర్లు సంఘీభావ పాదయాత్ర నిర్వహించారు.



నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ చదలవాడ అరవిందబాబు ఆధ్వర్యంలో నరసరావుపేటలో యువగళం సంఘీభావ పాదయాత్ర నిర్వహించారు. పెద్దఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



తెనాలిలో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో యువగళం సంఘీభావ పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్రలో టీడిపి శ్రేణులు వేలాదిగా పాల్గొన్నారు.



మైలవరంలో మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో యువగళం పాదయాత్రకు సంఘీభావంగా తెలుగు యువత బైక్‌ర్యాలీ నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.



విజయవాడ తూర్పు నియోజకవర్గంలో ఎమ్మెల్యే రామమోహన్ ఆధ్వర్యంలో సోమవారం అశోక్‌నగర్‌లోని ఎమ్మెల్యే కార్యాలయం నుంచి పటమట ఎన్టీఆర్ సర్కిల్ వరకు యువగళం సంఘీభావ పాదయాత్ర చేశారు. అనంతరం భారీకేకును కట్ చేశారు. పెద్దఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

మచిలీపట్నం కార్పొరేషన్ పరిధిలో మాజీ మంత్రి కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో సోమవారం 7 కిలోమీటర్లు యువగళం సంఘీభావ పాదయాత్ర నిర్వహించారు.




పెడన నియోజకవర్గ ఇన్చార్జి కాగిత కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో నడుపూరు గ్రామం నుండి పెనుమల్లి గ్రామం వరకు సంఘీభావ పాదయాత్ర నిర్వహించారు.



తిరువూరు నియోజకవర్గంలో నియోజకవర్గ ఇన్చార్జ్ శావల దేవదత్ ఆధ్వర్యంలో గంపలగూడెం మండలం అమ్మిరెడ్డిగూడెం నుండి గంపలగూడెం వరకు సుమారు ఏడు కిలోమీటర్ల యువగళం సంఘీభావ పాదయాత్ర నిర్వహించారు.

పొన్నూరులో మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర ఆధ్వర్యంలో పొన్నూరులో యువగళం సంఘీభావ పాదయాత్ర నిర్వహించారు.



గుంటూరు తూర్పు నియోజకవర్గ ఇన్చార్జ్ నసీర్ ఆధ్వర్యంలో బస్టాండ్ వద్ద ఎన్టీఆర్ ఐలాండ్ నుంచి ఏడు కిలోమీటర్లు యువగళం సంఘీభావ పాదయాత్ర కొనసాగింది.



మాజీ ఎమ్మెల్యే బొండా ఉమ ఆధ్వర్యంలో అయోధ్యనగర్‌లో యువగళం యాత్రకు సంఘీభావంగా భారీ ప్రదర్శన చేశారు.



సత్తెనపల్లిలో యువగళంకు సంఘీభావంగా పాదయాత్ర నిర్వహించారు. అయ్యప్పస్వామి ఆలయంలోని. ఇరుకుపాలెం. మాదల గ్రామంలోని ఉన్న మహంకాళిదేవి ఆలయంలో 101 కొబ్బరికాయలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. నియోజకవర్గ పరిశీలకులు తాతా జయప్రకాష్ నారాయణ, మాజీ ఎమ్మెల్యే వై వి ఆంజనేయులు తదితర ముఖ్యనేతలు పాల్గొన్నారు.






విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో ఎంపీ కేశినేని శ్రీనివాస్ ఆదేశాల మేరకు టీం టీడీపీ ఆధ్వర్యంలో సోమవారం యువగళం సంఘీభావ పాదయాత్ర నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించి పాదయాత్రను జెండా చెట్టు సెంటర్ నుంచి పశ్చిమ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయం వరకు పాదయాత్ర కొనసాగింది. మైనారిటీ నాయకులు బేగ్, పెందుర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వినుకొండలో మాజీ ఎమ్మెల్యే జివి ఆంజనేయులు ఆధ్వర్యంలో సంఘీభావ పాదయాత్ర నిర్వహించారు. వినుకొండ నుంచి శావల్యాపురం వరకు కొనసాగిన ఈ యాత్రలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా గుడివాడ బైపాస్ రోడ్డులోని టిడిపి నాయకులు వెనిగండ్ల రాము కార్యాలయంలో సోమవారం టిడిపి శ్రేణులు కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు.



దక్షిణ కోస్తా

చైతన్యరథం

https://www.telugudesam.org/



రాష్ట్రంలో జగన్ అనే అసమర్థుడు పాలనతో రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులతో సతమతమవుతున్నారనీ ప్రజలకు అండగా ఉండాలని వారిలో భరోసాతోనే యువగళం పాదయాత్ర ప్రారంభించారు. - కన్నా లక్ష్మీ నారాయణ, మాజీ మంత్రి

# 'యువగళం'కు 100వ రోజు సంఘీభావ పాదయాత్రలు

తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువ గళం పాదయాత్ర 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం రాష్ట్రంలోని 175 నియోజకవర్గాలలో పార్టీ నాయకులు,శ్రేణులు పాదయాత్రలు నిర్వహించి సంఘీభావం ప్రకటించారు.



ప్రకాశం జిల్లాలోని కనిగిరి మాజీ శాసనసభ్యులు తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ "యువగళం" పాదయాత్ర 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా వారి పాదయాత్రకు సంఘీభావం తెలుపుతూ పాములురులో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ నాయకులు కన్నా లక్ష్మీనారాయణ. జిల్లా అధ్యక్షులు బాలాజీ పాదయాత్ర నిర్వహించారు.





తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు యువగళం పాదయాత్ర 100 రోజులు పూర్తి అయిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ చీరాల నియోజకవర్గ ఇంఛార్జి ఎం.ఎం కొండయ్య అధ్వర్యంలో సంఘిభావ పాదయాత్రను టీడిపి నాయకులు. కార్యక్తలు తదితరులతో కలిసి విజయవంతం చేశారు.



## ఆత్మకూరు నియోజకవర్గంలో

టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గూటూరు మురళి కన్నబాబు ఆధ్వర్యంలో ఆత్మకూరు నియోజకవర్గ పార్టీ పరిశీలకులు బుల్లెట్ రమణ అతిథిగా ఆత్మకూరు నియోజకవర్గం ఆత్మకూరు మండలం దేపూరు గ్రామం నుండి అశ్వనిపురం, నువ్వూరుపాడు గ్రామాల మీదుగా ఆత్మకూరు పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన పాదయాత్ర 100 రోజులు పూర్తయిన సందర్భంగా పాదయాత్రకు సంఘీభావంగా 1500 మందితో పాదయాత్ర నిర్వహించారు



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువనేత నారా లోకేష్ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యువగళం పాదయాత్ర 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ వేగేశన నరేంద్ర వర్మ ముఖ్య అతిథిగా పాల్గొని సంఘీభావం తెలుపుతూ బాపట్ల మండలం మండూరుపల్లి నుండి అప్పికట్ల వరకు పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున పాదయాత్ర నిర్వహించారు.



## మార్టూరులో

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, నారా లోకేష్ యువ గళం పాదయాత్ర 100వ మైలురాయి చేరుకున్న సందర్భంగా మార్టూరులో మండల టిడిపి కార్యాలయం నుండి గన్నవరం సెంటర్ మీదుగా బొడ్డురాయి సెంటర్ వినాయకుని దేవాలయం వరకు సంఘీభావంగా పాదయాత్ర నిర్వహించారు.



కనిగిరిలో







కొండపి నియోజకవర్గంలో యువగళం పాదయాత్రకు సంఘీభావంగా పాదయాత్ర ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు నిర్వహించిన కొండపి శాసనసభ్యులు డా డోలా బాల వీరాంజనేయ స్వామి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య తదితరులు పాల్గొన్నారు

చైతన్యరథం
https://www.telugudesam.org/

> తెలుగుదేశం పార్టీ జాతియ అధ్యక్షులు నారా లోకేష్ చేపట్టిన యువగళం పాధయాత్రకు సంఘీభావంగా రాష్ట్ర వ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో ఘనంగా సంఘీభావ యాత్ర నిర్వహించారు
> - పయ్యావుల కేశవ్, ఎమ్మెల్యే



# 'యువగళం'కు సంఘీభావ పాదయాత్రలు

**తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువ గళం పాదయాత్ర 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం రాష్ట్రంలోని 175 నియోజకవర్గాలలో పార్టీ నాయకులు,శ్రేణులు పాదయాత్రలు నిర్వహించి సంఘీభావం ప్రకటించారు.**



### డోన్ నియోజకవర్గంలో

మన జాతీయ తెలుగుదేశంపార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర 100రోజులు అయిన సందర్భంగా సంఘీభావంగా బేతంచేర్ల మండలం టిడిపి అధ్యక్షులు ఉన్నాం ఎల్లనాగయ్య అధ్వర్యంలో బేతంచేర్ల మండలం, ఆర్.ఎస్.రంగాపురం గ్రామం నుండి మద్దిలేటిస్వామి దేవస్థానం వరకు పాదయాత్ర నిర్వహించి. అనంతరం ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డోన్ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి, డోన్ నియోజకవర్గ టిడిపి అబ్జర్వర్ కాటమయ్య తదితరులు పాల్గొన్నారు.



నారా లోకేష్ చేపట్టిన యువగలం పాదయాత్రకు సంఘీభావ యాత్రను ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సంఘమేశ్వర స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజా నిర్వహించారు. తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### చంద్రగిరి నియోజకవర్గంలో

నారా లోకేష్ బాబు యువగళం పాదయాత్ర 100 రోజులు పూర్తి చేసుకున్న సంధర్భంగా చంద్రగిరి నియోజకవర్గంలో పులివర్తి నాని గారి ఆధ్వర్యంలో సంఘీభావంగా పాదయాత్ర నిర్వహించారు.






### చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గంలో

నారా లోకేష్ యువగళం పాదయాత్ర 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా కుప్పం నియోజకవర్గ కోఆర్డినేటర్ పి.ఎస్ మునిరత్నం. ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ఆధ్వర్యంలో సంఘీభావంగా పాదయాత్ర నిర్వహించారు.



### నగరి నియోజకవర్గంలో

నారా లోకేష్ బాబు యువగళం పాదయాత్ర 100 రోజులు పూర్తి చేసుకున్న సంధర్భంగా నగరి నియోజకవర్గంలో గాలి భాను ప్రకాష్ ఆధ్వర్యంలో సంఘీభావంగా పాదయాత్ర నిర్వహించారు.



### చిత్తూరులో

నారా లోకేష్ బాబు యువగళం పాదయాత్ర 100 రోజులు పూర్తి చేసుకున్న సంధర్భంగా చిత్తూరు నియోజకవర్గ కో ఆర్డినేటర్. ఎమ్మెల్సీ దొరబాబు ఆధ్వర్యంలో గుడిపాలలో సంఘీభావంగా పాదయాత్ర నిర్వహించారు.

### పులివెందుల నియోజకవర్గంలో

నారా లోకేష్ పాదయాత్ర 100 రోజులు దాటిన సందర్భంగా లోకేష్ పాదయాత్రకు సంఘీభావం తెలుపుతూ. కడప జిల్లా పులివెందుల నియోజకవర్గంలో ఉల్లి మెల్ల నుంచి పులివెందుల పాత బస్టాండ్ వరకు ఐదు కిలోమీటర్ల మేర పాదయాత్ర చేసి సంఘీభావం తెలిపారు. ఇందులో భాగంగా రెడ్డప్ప శ్రీనివాస్ రెడ్డి పోలిట్ బ్యూరో, మాజీ ఎమ్మెల్సీ బి.టెక్ రవి భారీ ఎత్తున కళ్ళు చేదిరేలా తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాదయాత్రలో పాల్గొన్నారు.





### పూతలపట్టు నియోజకవర్గంలో

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శినారా లోకేష్ యువగళం పాదయాత్ర 100 రోజులు పూర్తయిన సందర్భంగా సంఘీభావం తెలియజేస్తూ స్థానిక నాయకుల ఆధర్వంలో యాదమర్రిలో పాదయాత్ర నిర్వహించారు.



### పలమనేరు నియోజకవర్గంలో

నారా లోకేష్ బాబు యువగళం పాదయాత్ర 100 రోజులు పూర్తి చేసుకున్న సంధర్భంగా పలమనేరు నియోజకవర్గ ఇంచార్జ్ అమర్నాథ్ రెడ్డి గారి ఆదేశాల మేరకు నియోజకవర్గ పరిశీలకులు గుమ్మడి దశరథచారి ఆధ్వర్యంలో సంఘీభావంగా పాదయాత్ర నిర్వహించారు.



### జీడీ నెల్లూరు నియోజకవర్గంలో

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర 100 రోజులు పూర్తయిన సందర్భంగా సంఘీభావం తెలియజేస్తూ జీడీ నెల్లూరు నియోజకవర్గ పరిశీలకులు మబ్బు దేవనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో దేవళంపేట నుండి కొత్తపల్లిమిట్ట వరకు పాదయాత్ర నిర్వహించారు.

# కేడర్ ఆనందోత్సాహాల నడుమ హోరెత్తిన 100వ రోజు యువగళం!

● సంఘీభావంగా యాత్రలో పాల్గొన్న తల్లి భువనేశ్వరి, కుటుంబసభ్యులు

● 100 రోజుల పాదయాత్రకు గుర్తుగా మోతుకూరులో పైలాన్ ఆవిష్కరణ






రాష్ట్రంలో అరాచక పాలనను అంతమొందించడమే లక్ష్యంగా యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 100వరోజు ప్రభంజనంలా సాగింది. శ్రీశైలం నియోజకవర్గంలో బోయరేవుల క్యాంప్ సైట్ నుంచి ప్రారంభమైన పాదయాత్ర జాతరను తలపించింది. టిడిపి కార్యకర్తల ఆనందోత్సాహాల నడుమ యువగళం 100వ రోజు పాదయాత్ర సాగింది. యువనేత లోకేష్ తో కలిసి తల్లి భువనేశ్వరి, నందమూరి కుటుంబసభ్యులు అడుగులు వేశారు. జైలోకేష్, జై తెలుగుదేశం నినాదాలతో యువగళం పాదయాత్ర మార్గం హెూరెత్తింది. పెద్దఎత్తున తరలివచ్చిన కార్యకర్తలు, అభిమానులు, 3 కి.మీ. మేర ట్రాఫిక్ స్తంభించింది. నారా లోకేష్ యువగళం పాదయాత్ర 100 రోజులు పూర్తయిన సందర్భంగా మోతుకూరులో తల్లి భువనేశ్వరితో కలిసి యువనేత లోకేష్ పైలాన్ ను ఆవిష్కరించారు. 100 రోజుల పాదయాత్ర కు గుర్తుగా టిడిపి నేతలు 100 మొక్కలు నాటారు. ఈ సందర్భంగా శ్రీశైలం ఇన్చార్జి బుడ్డా రాజశేఖర్ రెడ్డి నిలువెత్తు జ్ఞాపికను యువనేతకు అందజేశారు. లోకేష్ పాదయాత్ర లో పాల్గొన్న నారా భువనేశ్వరి, కుటుంబ సభ్యులు లోకేశ్వరి, హైమావతి, ఇందిర, నందమూరి జయశ్రీ, నందమూరి దేవన్, నందమూరి మణి, సీహెచ్ శ్రీమాన్, సీహెచ్ చాముండేశ్వరి, గారపాటి శ్రీనివాస్, కాటమనేని దీక్షిత, కాంటమనేని బాజీ, ఎనిగళ్ల రాహుల్ తదితరులు పాల్గొన్నారు. 100 రోజుల యాత్ర పూర్తి చేసుకున్న సందర్భంగా క్యాంప్ సైట్ లో తెలంగాణ టిడిపి అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్, సీనియర్ నేత రావుల చంద్రశేఖరరెడ్డి, మహిళా అధ్యక్షురాలు షకీలా రెడ్డి, యువత అధ్యక్షుడు పొగాకు జైరాం తదితరులు శుభాకాంక్షలు తెలిపారు. సంతజూటూరులో చెంచు సామాజికవర్గీయులతో యువనేత సమావేశమై వారి సాధకబాధకాలు విన్నారు. మధ్యాహ్నం భోజన విరామానంతరం సంతజూటూరు నుంచి భోజనవిరామానంతరం సంతజూటూరు నుంచి కొనసాగిన పాదయాత్రలో యువనేతతో పాటు తల్లి భువనేశ్వరి, నందమూరి కుటుంబ సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. లోకేష్ తో పాటు నందమూరి కుటుంబసభ్యులను చూసేందుకు జనం భారీగా రోడ్లపైకి వచ్చారు. జనసమూహాన్ని అదుపు చేయలేక వాలంటీర్లు, యువగళం బృందాలు నానా తంటాలు పడ్డారు. దారిపొడవునా లోకేష్, తల్లి భువనేశ్వరి, నందమూరి కుటుంబసభ్యులకు జనం నీరాజనాలు పట్టారు. యువనేతకు దారిపొడవునా మహిళలు దిష్టితీసి హారతులిచ్చారు. పాదయాత్ర దారిలో మహిళలు, వృద్ధులు చెప్పిన సమస్యలను లోకేష్ ఓపిగ్గా ఆలకిస్తూ భరోసా ఇచ్చారు. పాదయాత్ర 100వరోజుకు చేరుకున్న సందర్భంగా నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చి సంఘీభావం తెలిపారు. పరమటూరు క్రాస్ వద్ద పెద్దఎత్తున జనం రోడ్లపైకి వచ్చి యువనేతకు ఘనస్వాగతం పలికారు. అనంతరం పాదయాత్ర బండిఆత్మకూరు శివారు విడిది కేంద్రానికి చేరుకుంది.

**యువనేత ఎదుట వ్యక్తమైన అభిప్రాయాలు:**

**వచ్చే ఆదాయం కాస్త ఫైన్లకే సరిపోతోంది!**

**-షేక్ ఇనయతుల్లా, బండిఆత్మకూరు**

నేను ట్రావెల్స్ కు కారు కిరాయికి తిప్పుతుంటాను. డీజిల్ రేట్లు, టాక్సులు విపరీతంగా పెరిగాయి. వారంలో వివిధరకాల సాకులతో ఐదారు సార్లు ఫైన్లు వేస్తున్నారు. వచ్చే కాసిని డబ్బులు ఫైన్లకే సరిపోతున్నాయి. బాడిగలు అంతంతమాత్రంగానే ఉన్నాయి. టిడిపి హయాంలో సబ్సిడీపై 2లక్షలు ఇస్తే కారు కొనుక్కున్నాను. పాపకు పెళ్లి చేస్తే ప్రభుత్వం నుంచి ఎటువంటి సాయం లేదు. గతంలో 200 వచ్చే కరెంటు బిల్లు ఇప్పుడు 600 వస్తోంది. మా అబ్బాయికి బి.టెక్ పూర్తయి రెండేళ్లయింది. ఉద్యోగం లేక ఇంట్లో ఖాళీగా ఉంటున్నాడు. ఈ అరాచక ప్రభుత్వం పోతేనే మాలాంటి వారి బతుకులు బాగుపడతాయి.

**రవాణా చార్జీలు భారంగా మారాయి**

**-ఇస్మాయిల్, చికెన్ షాపు యజమాని, బండిఆత్మకూరు**

నేను చికెన్ షాపు పెట్టుకొని జీవనం సాగిస్తున్నాను. వ్యాపారం ఏమీ బాగోలేదు. డీజిల్ ధరలు విపరీతంగా పెరగడంతో ట్రాన్స్ పోర్టు ధరలు పెరిగాయి. ఫారంలో 120 ఉంటే షాపుకు చేరేసరికి లైవ్ చికెన్ రూ.150 అవుతోంది. గతంలో 400 ఉండే కరెంటు బిల్లు ఇప్పుడు వెయ్యి వస్తోంది. సొంత స్థలం ఉంది కానీ, ఈ ప్రభుత్వం ఇల్లు కట్టుకోవాలంటే భయమేసి వాయిదా వేసుకున్నాను. ట్రాక్టర్ ఇసుక రూ.10వేలకు పైనే పలుకుతోంది. మా పాప ఫార్మసీ చదువుతోంది. ఫీజు రీఎంబర్స్ మెంట్ చేస్తామని చేయలేదు. దీంతో గత ఏడాది 1.70లక్షలు కట్టాను. నిత్యావసర వస్తువులు, గ్యాస్, డీజిల్ అన్ని ధరలు పెరిగాయి. సామాన్యుడు బతకడం కష్టంగా ఉంది.

**ఎరువుల ధరలు విపరీతంగా పెరిగాయి**

**-సుబ్రహ్మణ్యం, రైతు, బుక్కాపురం**

నేను 10ఎకరాల్లో వ్యవసాయం చేస్తున్నాను. అరటి, వరిపంటలు వేస్తే గతఏడాది రూ.4లక్షలు నష్టం వచ్చింది. ప్రభుత్వం నుంచి ఎటువంటి సాయం అందలేదు. ఎరువులు, పురుగుమందులు ధరలు విపరీతంగా పెరిగాయి. 28:28 ఎరువు కట్ట గతంలో రూ.700 ఉంటే ఇప్పుడు 2వేలు అయింది. గత ప్రభుత్వంలో 90శాతం సబ్సిడీపై డ్రిప్ పరికరాలు అందించేవారు. ఇప్పుడు ఆ పథకం మూలనపెట్టారు. మా అబ్బాయి బి.టెక్ చదువుతున్నాడు. మా బిడ్డల భవిష్యత్ బాగుండాలంటే చంద్రబాబు సిఎం కావాలి.

**ఎన్నిసార్లు అడిగినా పెంఛను ఇవ్వడం లేదు**

**-శివయ్య, లింగాపురం**

నేను వ్యవసాయ కూలీగా జీవిస్తున్నాను. బిడ్డలు పెళ్లిచేసుకొని వెళ్లిపోయారు. నాకు ఎటువంటి పొలం లేదు. బతకడానికి ఎటువంటి ఆధారం లేదు. పించనుకు దరఖాస్తు చేస్తే పట్టించుకోలేదు. వాలంటీరు, సచివాలయంలో ఎన్నిసార్లు చెప్పుకున్నా ఉపయోగం లేదు. కూలీ పని దొరికిన రోజు భోజనం ఉంటుంది. లేనిరోజు పస్తులే. నాకు పింఛను ఇప్పించండి. 50ఎకరాల పొలం ఉన్నవారికి కూడా పెన్షన్ వస్తోంది. నాలాంటి వాడికి పెన్షన్ ఇవ్వడం లేదు.







# చెంచుల కోసం ప్రత్యేక ఉపాధి పథకాలు అమలుచేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

చేస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. సంతజూటూరులో చెంచు సామాజికవర్గం ప్రతినిధులతో యువనేత లోకేష్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ చెంచులకు ప్రత్యేక అటవీ హక్కులు ఉన్నాయి. మీ హక్కులు కాలరాసే అధికారం ఎవరికీ లేదు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే మీకు అడవికి వెళ్లి స్వేచ్ఛగా ఫలసాయాన్ని పొందే హక్కు కల్పిస్తాం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే చెంచు గూడెం లో పక్కా ఇళ్లు, రోడ్లు, త్రాగునీరు, డ్రైనేజ్ , ఇతర మౌలిక వసతులు ఏర్పాటు చేస్తాం. ఐటిడిఏ ద్వారా అందే అన్ని సంక్షేమ కార్యక్రమాలను చెంచు లకు అందజేస్తాం. గిరిజనలు తయారు చేసే ఉత్పత్తులు రాష్ట్ర వ్యాప్తంగా మార్కెట్ చెయ్యడానికి ప్రత్యేక అవుట్ లెట్స్ ఏర్పాటు చేసి ప్రోత్సహిస్తాం. ఏకో టూరిజం ఏర్పాటు చేసి గిరిజనులు, చెంచులకి ప్రయోజనాలు కలిగేలా చేస్తాం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే అన్ని చెంచుగూడెంలను అభివృద్ధి చేసే బాధ్యతని నేను తీసుకుంటా అని లోకేష్ హామీ ఇచ్చారు.





## చెంచులకు భూములు కేటాయిస్తాం

100 రోజులు పాదయాత్ర పూర్తి చేసుకున్న సందర్భంగా చెంచు సోదరులతో సమావేశం అవ్వడం నాకు ఎంతో సంతోషంగా ఉంది. చెంచుల్లో పోరాట స్ఫూర్తి ఎక్కువ. బ్రిటీష్ వారిపై పోరాడి నల్లమల లోకి అడుగు పెట్టకుండా అడ్డుకున్న చరిత్ర చెంచులది. చెంచులు నిజాయితీగా ఉంటారు. సాయం పొందితే మర్చిపోరు. కృతజ్ఞతగా ఉంటారు అని లోకేష్ వెల్లడించారు. చెంచులకు 50 ఏళ్లకే పెన్షన్ ఇచ్చింది టిడిపి. గిరిజనుల మేలు కోసం ఐటిడిఎ ఏర్పాటు చేసింది టిడిపి. చెంచులు అనేక సమస్యలు ఎదుర్కుంటున్నారు. అరకు కాఫీ కి ప్రంపంచం వ్యాప్తంగా ఒక బ్రాండ్ క్రియేట్ చేసింది టిడిపి. ఆర్డిటి లాంటి సంస్థలతో ఒప్పందం చేసుకొని చెంచులకు మేలు చేసే కార్యక్రమాలు చేపడతాం. టిడిపి హయాంలో తాండా లో గ్రావిటీ ప్రాజెక్టులు నిర్మించి తాగునీటి సమస్య ను పరిష్కరించాం. చెంచు లకి భూములు కేటాయించి పట్టాలు ఇస్తాం. వ్యవసాయం కోసం బోర్లు వెయ్యడం తో పాటు సోలార్ మోటార్లు బిగిస్తాం. దగ్గర లో ఉన్న చెరువుల ద్వారా పైప్ లైన్ ద్వారా సాగునీరు అందిస్తాం. బ్యాంకుల ద్వారా రుణాలు అందిస్తామని చెప్పారు.

## అటవీ అధికారులు వేధింపులు లేకుండా చేస్తాం



వైసిపీ నాయకులు చెంచు లను అవమానించే విధంగా మాట్లాడటం దారుణం. వేధించడం అన్యాయం. ఆఖరికి చెంచుల నిధులు కూడా కొట్టేశాడు జగన్ అని లోకేష్ ఆరోపించారు. టిడిపి హయాంలో గిరిజనుల అభివృద్ధి కోసం 15 వేల కోట్లు ఖర్చు పెట్టాం. టిడిపి వచ్చిన వెంటనే ఐటిడిఏ లను ప్రక్షాళన చేస్తాం. చెంచులు అంతరించి పోయే జాతుల్లో ఉన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే మిమ్మలని ప్రత్యేకంగా పరిగణించి మిమ్మలని





కాపాడుకుంటాం. చెంచు పిల్లల చదువు కోసం ప్రత్యేక స్కూల్స్ ఏర్పాటు చేయడంతో పాటు, చెంచుల నే టీచర్లు గా నియమిస్తాం. చెంచులకు ఫారెస్ట్ అధికారుల వేధింపులు లేకుండా చేస్తాం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే మొదటి ఏడాది లోనే చెంచులకు పక్కా ఇళ్లు నిర్మించి ఇస్తాం. అందరం కలిసి గృహ ప్రవేశం చేద్దాం. చెంచుల్లో ఉన్న బాధ, ఆవేదన నాకు అర్ధం అయ్యింది. బ్యాక్ లాగ్ పోస్టులు అన్ని భర్తీ చేసి చెంచులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు.

## యువనేత ఎదుట చెంచుల ఆవేదన





యువనేత ఎదుట పలువురు చెంచులు తమ గోడు వెళ్లబోసుకున్నారు. వెంకటమ్మ మాట్లాడుతూ జగన్ పాలనలో చెంచు గూడెం లో ప్రత్యేక ఉపాధి హామీ పనులు, పక్కా ఇళ్లు లేక ఇబ్బంది పడుతున్నాం. తాగు నీరు లేక ఇబ్బంది పడుతున్నాం. అడవిలోకి వెళ్ళడానికి అటవీ శాఖ అధికారులతో వేధింపులు ఎదుర్కుంటున్నాం. ఐటిడిఏల ద్వారా చెంచు లకు ఎటువంటి సాయం అందడం లేదని తెలిపింది. వీరన్న మాట్లాడుతూ 42 చెంచు గూడెంలు ఇబ్బంది పడుతున్నాం. మా హక్కుగా ఇవ్వాల్సిన భూములు ఇవ్వడం లేదు. మాకు పట్టాలు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారు. వైసిపి ప్రభుత్వం లో మాకు ఏ మేలు జరగకపోగా. వేధింపులు ఎక్కువ అయ్యాయి. అడవి మా హక్కు. జగన్ మా హక్కు హరిస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. లింగమ్మ మాట్లాడుతూ బోర్లు లేవు. ఎన్నికల ముందు సాగునీరు కోసం బోర్లు అందిస్తామని అన్నారు. ఇప్పుడు అధికారులను అడిగితే పోయి జగన్ ని అడగమని అంటున్నారు. కనీసం లోన్లు కూడా రావడం లేదు. టెట్ నిబంధన ఉండటం వలన చెంచ లు టీచర్ పోస్టులు పొందలేకపోతున్నారు. గతంలో చెంచులకు టీచర్ పోస్టులు వచ్చేవని చెప్పారు.



చైతన్యరథం

# యువగళం పాదయాత్రలో ముఖ్య ఘట్టాలు

● పరాకాష్టకు చేరిన వైసీపీ నాయకుల దాష్టీకాలకు వ్యతిరేఖంగా పుట్టింది ఈ యువగళం. జగన్ నిరంకుశ పాలనకు చమరగీతం పాడేందుకు అవతరించింది ఈ యువగళం. అణిచివేతకు గురవుతున్న వారి గొంతుకగా పుట్టింది ఈ యువగళం. రాష్టంలో కొనసాగుతున్న అరాచక పాలనను అంతమెందించేందుకు జనగళమే యువగళంమై పుట్టుకొచ్చి, నవోద్యమమై పుట్టుకొచ్చింది.

● ప్రభుత్వ వైఫల్యాలను పాదయాత్రలో ప్రశ్ని స్తున్నందుకు యుగళాన్ని ఆపేందుకు చాలావిఫలయత్నా లు చేసింది ఈ సైకో ప్రభుత్వం. జీవో నెం 1 ని తీసుకుని రావడం నుంచి డ్రోన్ లను మోహరించడం వరకు, వాహనాలను అడ్డుకోవడం నుంచి మీటింగ్ లలో కరెంటు తీసేయడం వరకు అన్నీ చేశారు. కానీ ప్రతీ సంక్షోభాన్ని అవకాశంగా మలుచుకుని ప్రజలకు మరింత చేరువయ్యారు.

● గడిచిన వందరోజుల పాదయాత్రలో రాష్ట్రంలోని మొత్తం జనాభాలో మూడో వంతుమందికి యువగళం చేరువైంది. అరాచక ప్రభుత్వంపై ఎక్కు పెట్టిన బాణంగా మొదలైన యువగళంలో కొన్ని లక్షల మంది మద్దతుగా అడుగులేశారు. వారి సమస్యలను చెప్పుకున్నారు.

● సెల్ఫీ ఛాలెంజ్ పేరుతో నారా లోకేష్ చేపట్టిన ఈ కార్యక్రమం ఎంతో మంది అవినీతి ఎమ్మె ల్యే లను ప్రజల ముందు నిలబెట్టింది. అధికారపార్టీ నాయకులకు



ముచ్చెమటలు పట్టించింది. అవినీతి ప్రశ్నించటంతో పాటు గతంలో రామారావు గారు, చంద్రబాబు గారు చేపట్టిన అభివృద్ధిని రాష్ట ప్రజలకు చూపించే ప్రయత్నం చేసి సక్సె స్ అయ్యారు.

● "హలో లోకేష్", "రైతన్నతో లోకేష్", "లోకేష్ తో గుఫ్తాగు", "పల్లె ప్రగతి కోసం లోకేష్" వంటికార్యక్రమాల ద్వా రా కొన్ని లక్షలమందికి ప్రశ్నించే గొంతును ఇచ్చా రు నారా లోకేశ్. దీంతో రాయలసీమలోని ఎంతో మంది ప్రజలు లోకేశ్ కు మద్దతుగా యువగళంలో భాగం అయ్యారు.

● నారా లోకేష్ సుమారు 800 వివిధ వర్గాల వారితో పాదయాత్రతో సమావేశమయ్యారు. అనేక చేతి వృత్తుల వారితో కూడా మాట్లాడారు. వారి సంక్షేమం కోసం పోరాడతానని హామీ ఇచ్చారు. అంతేగాకుండా యువ గళం ద్వా రా లోకేష్ ఇప్పటివరకు అణిచివేతకు గురైన 150 సామాజిక వర్గాల వారకు గొంతుకగా మారారు.

● ప్రభుత్వం ద్వా రా ఇబ్బందులు పడుతున్న ప్రజలు వారి బాధను పంచుకోవడానికి యువగళం ఓ చిరునామాగా మారింది. వైసీపీ నాయకుల ఆకృత్యాలకు బలైనన బాధితులు కూడా ముందుకు వచ్చి, తమకు జరిగిన అన్యాయాలను ధైర్యంగా బయటపెట్టే వేదికగా యువగళం మారింది. రజక వర్గానికి చెందిన మిస్బా తల్లిదండ్రులు, మునిరాజమ్మ వంటి వైసీపీబాధితులకు కూడా గొంతుక అయింది మన యువ గళం.

● నారా లోకేష్ యువ నాయకుడిగా తనను తాను నిరూపించుకోవడమే కాకుండా యువగళంలో అడుగడుగునా ప్రభుత్వ వైఫల్యా లను ఎత్తి చూపుతూ ప్రభుత్వానికి సింహస్వప్నంగా మారారు. సెల్ఫీ ఛాలెంజ్ ల ద్వా రా అధికార పార్టీ నేతల అవినీతి చిట్టాలను బయటపెట్టారు.

● యువగళం ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టిస్తోంది. తాడేపల్లి ప్యాలెస్ లో వచ్చే ఎన్నికలపై ఆందోళన కలిగిస్తుంది. అధికార పార్టీని ప్రశ్నించిన వారిపై తప్పుడు కేసులు పెడుతున్న వారికి అండగా నిలుస్తోంది. సైకో పాలనను తిరస్కరించేలా ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు స్పష్టమైన ఆధిక్యాన్ని ఇచ్చారు.

# మీకు, మీ కుటుంబాలకు ఏమిచ్చినా రుణం తీరదు

- వలంటీర్లను అభినందించిన నారా భువనేశ్వరి
- స్వయంగా భోజనం వడ్డించి వలంటీర్లకు అభినందన





కుటుంబాలను వదిలిపెట్టి వచ్చి యువగళం పాదయాత్రలో నారా లోకేష్ కు అండగా నిలిచిన వలంటీర్లకు, వారి కుటుంబ సభ్యులకు ఏమి ఇచ్చినా రుణం తీరదు అని నారా భువనేశ్వరి అన్నారు. యువగళం క్యాంప్ సైట్ లో వలంటీర్లతో ఆమె కాసేపు ముచ్చటించారు. వలంటీర్లకు, యువగళం టీమ్ కు స్వయంగా భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా వలంటీర్లతో మాట్లాడుతూ.. ఒక్క రోజు నడవడమే మాకు చాలా కష్టంగా అనిపించింది. కానీ వలంటీర్లు 100రోజులుగా లోకేష్ వెంటే నడవడం అభినందనీయం. విజన్ ఉన్న నాయకుడు లోకేష్, ఇలాంటి వ్యక్తికి మీలాంటి గొప్ప టీమ్ లోకేష్ కు దొరకడం అదృష్టం. మీసేవలు ఇలాగే కొనసాగించండి. మీతో మేముంటాం అని వలంటీర్లతో భువనేశ్వరి అన్నారు. వలంటీర్ల వసతులపై కోఆర్డినేట్లను ఆరా తీశారు. జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు.

# డ్వాక్రా సంఘాల ద్వారా ధాన్యం కొనుగోళ్ళు

## నారా లోకేష్ హామీ

తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గతంలో మాదిరిగా డ్వాక్రా సంఘాల ద్వారా ప్రతి గింజ కొనుగోలు చేస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా సోమవారం శ్రీశైలం నియోజకవర్గం మోతుకూరు గ్రామంలో కళ్లంలో ఆరబోసిన ధాన్యం కుప్పను యువనేత లోకేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా మహిళా రైతు లక్ష్మీదేవి మాట్లాడుతూ మా గ్రామంలో రైతు భరోసా కేంద్రం ఉన్నా ఉపయోగంలేదు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర క్వింటా రూ.1940కి కొనకపోవడంతో, మిల్లర్లకు రూ.1500కి అమ్ముకుంటున్నాం. ఎకరంలో వరిపంట వేశాను. కూలీఖర్చులు, పెట్టుబడులన్నీ పెరిగిపోయాయి. ఇలాగైతే మాకు ఎటువంటి లాభంలేదు అని లోకేష్ ఎదుట వాపోయారు. అందుకు లోకేష్ సానుకూలంగా స్పందించారు. ధాన్యం మొత్తాన్ని కొంటానన్న జగన్ తాడేపల్లి ప్యాలెస్ లో తొంగొని రైతులను గాలికొదిలేశారు. ధాన్యం కొనుగోలుచేయాలని అడిగిన రైతులను పౌరసరఫరాల మంత్రి ఎర్రిపప్పలని దూషిస్తున్నాడు. మరో ఏడాది ఓపిక పడితే ఎర్రిపప్పలు ఎవరో ప్రజలే తేలుస్తారు. పంటపెట్టుబడులను తగ్గించి వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తాం అని లోకేష్ హామీ ఇచ్చారు.

# అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ

## నారా లోకేష్ వెల్లడి

టిడిపి అధికారంలోకి రాగానే మెగా డిఎస్సీ ప్రకటించి, టీచర్ ఉద్యోగాలు భర్తీచేస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా సోమవారం శ్రీశైలం నియోజకవర్గం పెదదేవలాపురం శివార్లలో మిరపచేలో పనిచేస్తున్న కూలీలను కలిసిన యువనేత లోకేష్ వారి సాధకబాధకాలు తెలుసుకున్నారు. రైతుకూలీ మరియమ్మ మాట్లాడుతూ నా కొడుకు సునీల్ ఎంఎ చదివాడు. నాలుగేళ్లుగా ఉద్యోగం రావడంలేదు. జగన్ ఉద్యోగాలిస్తానని మోసం చేశాడు. మీరు వచ్చాక ఉద్యోగాలు ఇప్పించాలని కోరింది. శాంతమ్మ మాట్లాడుతూ మా పిల్లలు నలుగురు డిగ్రీ పూర్తిచేసి బి.ఇడి చదివారు. డిఎస్సీ లేకపోవడంతో ఉద్యోగాలు లేక ఖాళీగా ఉన్నారు. మెగా డిఎస్సీతో ఉద్యోగాలివ్వాలని విన్నవించింది. మరికొందరు మహిళా కూలీలు మాట్లాడుతూ 45ఏళ్లకే పెన్షన్ ఇస్తానని చెప్పి జగన్ మోసం చేశాడు. కొంతమందికి ఎప్పటినుంచో ఇస్తున్న పెన్షన్ తీసేశారని వాపోయారు. పొలంపనులకు చేసుకుంటున్న తమకు గతంలో చంద్రన్న బీమా ఉండేది. జగన్ ప్రభుత్వం వచ్చాక తీసేశారని చెప్పారు. వారి సమస్యలపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో యువకులు, రైతులు, రైతుకూలీలు అందరూ బాధితులే. జగన్ మాయమాటలు నమ్మిన లక్షలాది యువత అప్పులు చేసి కోచింగులు తీసుకున్నారు. 45ఏళ్లకే పెన్షన్ ఇస్తానన్న జగన్ రాష్ట్రవ్యాప్తంగా 6లక్షల పెన్షన్లు పీకేశాడు. టిడిపి అధికారంలోకి రాగానే జగన్ రద్దుచేసిన పెన్షన్లన్నీ పునరుద్ధరిస్తాం. వ్యవసాయ కూలీలకు చంద్రన్న బీమా వర్తింపజేస్తామని లోకేష్ వెల్లడించారు.

# ఎన్టీఆర్ కుటుంబసభ్యులకు ఆహ్వానం







నందమూరి తారక రామారావు శతజయంతిని పురస్కరించుకొని ఎన్టీఆర్ లిటరేచర్, సావనీర్ అండ్ వెబ్‌సైట్ కమిటీ మే 20 సాయంత్రం 5 గం.లకు హైదరాబాద్, కూకట్‌పల్లి, హౌసింగ్ బోర్డులోగల కైతలాపూర్ మైదానంలో ఎన్టీఆర్‌పై ప్రత్యేకంగా రూపొందించిన శకపురుషుడు సావనీర్, 'జయహో ఎన్టీఆర్' వెబ్‌సైట్‌ల ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తోందని మాజీ ఎమ్మెల్సీ టిడి జనార్దన్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి అతిథులుగా ఎన్.టి.రామారావు కుటుంబ సభ్యులందరినీ ఆహ్వానించడం జరుగుతుందన్నారు. ఎన్టీఆర్ కుమారులు నందమూరి బాలకృష్ణ, నందమూరి రామకృష్ణ సహకారంతో కమిటీ ఛైర్మన్ శ్రీ టి.డి.జనార్ధన్, డాక్టర్ దగ్గుబాటి వెంకటేశ్వరరావు, శ్రీమతి పురందీశ్వరిను, నందమూరి జయకృష్ణని, నందమూరి మోహనకృష్ణని, శ్రీమతి గారపాటి లోకేశ్వరిని, శ్రీ కంఠంనేని ఉమాశ్రీనివాస ప్రసాద్‌ని, నందమూరి కళ్యాణ్ చక్రవర్తిని, నందమూరి కళ్యాణ్‌రామ్‌ని, కాట్రగడ్డ రుక్మాంగదరావు (ఎన్టీఆర్ బావమరిది)ని, ఇంకా ఇతర కుటుంబసభ్యులను కలిసి ఆహ్వాన పత్రాలు అందించి వారందరూ తమ కుటుంబ సభ్యులతో సహా ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# క్విడ్ ప్రో కో మరకను చంద్రబాబుకు అంటించేందుకు జగన్ కుట్ర

### మాజీ మంత్రి కిమిడి కళా వెంకట్రావు

క్విడ్ ప్రో కో మరకను చంద్రబాబుకు అంటించేందుకు జగన్ రెడ్డి కుట్ర పన్నుతున్నారని, ఇన్నర్ రింగ్ రోడ్ కేసులో చట్టబద్ధత లేదని, ప్రజా ప్రయోజనం కూడా లేదని మాజీ మంత్రి కళా వెంకట్రావు అన్నారు. దేశంలోనే అతిపెద్ద అవినీతిపరుడిగా జగన్ రెడ్డి రికార్డులకెక్కారనే విషయాన్ని సజ్జల మర్చిపోయారా? అమరావతిలో ఇన్ సైడర్ ట్రేడింగ్ జరగలేదని హైకోర్టు స్పష్టం చేసింది. అమరావతిలో లేని, వేయని రింగ్ రోడ్డు, పైగా సుప్రీంకోర్టులో పెండింగ్ లో ఉన్న అంశంలో క్విడ్ ప్రోకో అంటూ చట్టవిరుద్ధంగా జీవో 89 విడుదల చేశారు. తన అవినీతి మరకను చంద్రబాబుకు అంటించేందుకు జగన్ రెడ్డి ఇన్నర్ రింగ్ రోడ్ కుట్రకు తెరలేపారు. చంద్రబాబు, నారాయణ, లింగమనేని రమేష్ లపై తప్పుడు కేసులు పెట్టారు. లింగమనేని కుటుంబం 1986-2014కు మధ్య భూములను కొనుగోలు చేశారు. రాష్ట్ర విభజన తర్వాత ఆస్తులు కొనుగోలు చేయలేదనే విషయాన్ని గుర్తించాలి. ఇన్నర్ రింగ్ రోడ్ అలైన్‌మెంట్ కారణంగా లింగమనేని కుటుంబం 14 ఎకరాల భూమిని కోల్పోయింది. లింగమనేని భూములు ప్రతిపాదిత ఇన్నర్ రింగ్‌రోడ్డుకు 4 నుంచి 10 కి.మీ దూరంలో ఉన్నాయనేది వాస్తవం. ఆయన ఆస్తులు ఇన్నర్ రింగ్ రోడ్డుకు ఆనుకుని లేవు. లింగమనేని ఏవిధంగా లబ్ధి పొందారో ఇప్పటివరకు ఆధారాలు చూపలేకపోయారు. జగన్ రెడ్డి మెప్పు కోసమే అధికారులు తప్పుడు కేసులు పెడుతున్నారు. ఇన్నర్ రింగ్ రోడ్డుతో కూడిన మాస్టర్ ప్లాన్ ను హైకోర్టు సమర్థించింది. ఇప్పుడు ఆ కేసు సుప్రీంకోర్టులో ఉంది. సబ్ జుడీషియస్‌గా ఉన్న రమేష్ ఆస్తిని అటాచ్ చేయడం చట్టం ముందు నిలవదని జగన్ రెడ్డికి తెలిసి కూడా రాజకీయ దుష్ప్రచారం కోసమే అటాచ్ మెంట్ నాటకం ఆడుతున్నారు. చంద్రబాబు నాయుడు నివాసం ఉంటున్న భవనం ఆయన పేరున రిజిష్టర్ చేయలేదని జీవోలోనే పేర్కొన్నారు. లింగమనేని గెస్ట్ హౌస్ కు చంద్రబాబు రెంట్ చెల్లిస్తున్నారు. ఆ గెస్ట్ హౌస్ కు యజమాని లింగమనేని అయినప్పుడు అందులో చంద్రబాబు క్విడ్ ప్రోకో ఎలా ఉంటుందనే విజ్ఞత లేకుండా తప్పుడు జీవో ఇచ్చారు. ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో ప్రజాప్రయోజనం ఏమీలేదు, చట్టబద్ధత లేదు. ఒక అబద్ధాన్ని పదేపదే చెప్పి నిజం చేయాలని చూస్తున్నారు. మీ ఆటలు సాగబోవు. ఇన్నర్ రింగ్ రోడ్డు కాగితాల మీదనే ఉన్నది. భూమిపై రోడ్డు నిర్మించలేదు. ఇందులో క్విడ్ ప్రోకో ఎలా జరుగుతుందో చెప్పాలి. తన నేరాలు, కుంభకోణాలు కప్పిపెట్టుకునేందుకు



జగన్ రెడ్డి ఎదుటివారికి తన అవలక్షణాల్ని అంటకట్టడాన్ని ప్రజలు విశ్వసించరు, సహించరు. జగన్ రెడ్డి ఎన్ని కుట్రలు చేసినా పెల్లుబికుతున్న ప్రజాగ్రహాన్ని తప్పించుకోలేరు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ పై దుష్ప్రచారం చేసి లబ్ధిపొందాలనే మీ దుర్బుద్ధికి ప్రజలే తగిన సమాధానం చెబుతారు.

# వైసిపి అరాచక పాలనపై జాతిని జాగృతం చేయాలి

యువగళాన్ని వినిపిస్తూ కదం తొక్కుతూ వైసీపీ అరాచక పాలనపై తెలుగుజాతిని యువ జాగృతం చేస్తూ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు పాదయాత్ర 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా మన ప్రతిపాడు నియోజకవర్గంలో సంఘీభావం తెలుపుతూ తెలుగుదేశం పార్టీ ఆదేశానుసారం కోయవరిపాలెం నుండి ప్రత్తిపాడు మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వరకు పాదయాత్ర జరిగింది. నియోజకవర్గ సమన్వయకర్త మాకినేని పెద్ద రత్తయ్య, నియోజకవర్గ పరిశీలకురాలు భీమినేని వందనదేవి పాల్గొన్నారు. నియోజక వర్గ ,జిల్లా మండల స్థాయి నాయకులు, వివిధ ప్రభుత్వ పదవులు నిర్వహించిన పార్టీ నాయకులు, ప్రస్తుత నాయకులు,తెలుగుదేశం పార్టీని గుండెలపై మోస్తున్న కార్యక ర్తలు పాదయాత్రలో పాల్గొని యువగళానికి మన మద్దతు తెలియజేయట మైనది.




# కడప జిల్లా ఘోర రోడ్డు ప్రమాదం

### టిడిపి అధినేత చంద్రబాబు దిగ్భ్రాంతి

కడప-తాడిపత్రి ప్రధాన రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఏడుగురు భక్తులు దుర్మరణం పాలయ్యారని, మరికొంతమంది తీవ్రగాయాల పాలవడం దిగ్భ్రాంతికి గురిచేసిందని టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు అన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానన్నారు. క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించాలని, మృతుల కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నానన్నారు.

చైతన్యరథం

# లోకేష్ అగ్ని గుండమై వైసిపి ప్రభుత్వాన్ని దహించి వేస్తాడు

**అవమానించి, అవహేళన చేసి నిప్పు కణికలా మార్చారు సీఎంగారు.. వర్ల రామయ్య**



పప్పు.. పప్పు అని అవమానించి, అవహేళన చేసిన వ్యక్తే మీపాలిట, మీప్రభుత్వం పాలిట నిప్పుకణికలామారి, అగ్నిగుండంలా మారి మీప్రభుత్వాన్ని దహించడానికి సిద్ధమయ్యాడవని టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యులు వర్ల రామయ్య హెచ్చరించారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ "తెలుగుదేశంపార్టీ యువనాయకుడు, పార్టీ జాతీయప్రధాన కార్యదర్శి, నారాలోకేశ్ పాదయాత్ర 100వ రోజుకి చేరింది. 1260 కిలో మీటర్లు యువనాయకుడు పాదయాత్ర చేశారు. ప్రస్తుతం నంద్యాలజిల్లాలో ఉన్నారు. ఆయన పాదయాత్ర నూరవ రోజుకి చేరిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో, 173 నియోజక వర్గాల్లోకూడా ఆ బిడ్డ నారాలోకేశ్ కు సంఘీభావం తెలియ చేస్తూ, మద్ధతుపలుకుతూ, ఆ బిడ్డ చేస్తున్న కఠోరదీక్ష, 400రోజులు, 4వేలకిలోమీటర్ల పాదయాత్ర చేయడానికి సంకల్పించి, ఆ బిడ్డను ఆశీర్వ దించ డంకోసం, ఆ బిడ్డకు మద్ధతు పలకడం కోసం, ఆ బిడ్డకు ధైర్యం పలకడంకోసం, ఆ బిడ్డను వీపుతట్టి ప్రోత్సహించడం కోసం, నేడు 173 నియోజకవర్గాల్లో బ్రహ్మండంగా సంఘీభావ యాత్రలు జరిగాయన్నారు. ఉలిక్కిపడింది అధికారపార్టీ, కంగారుపడింది అధికారపార్టీ, దిక్కుతోచని స్థితికిచేరింది అధికారపార్టీ. ఏమిటి మనగతి అని ఆలోచించుకునే స్థితికిచేరింది అధికార పార్టీ. ఆనాడు పప్పు పప్పు అని ఎగతాళి చేసిన వారికి, ఈ రోజున అదిపప్పుకాదు, నిప్పుకణిక. ఆ నిప్పు కణిక అధికార పార్టీని మంటల్లోమలమలా కాల్చడానికి సిద్ధంగా ఉందని తెలియచేసిన నారా లోకేశ్ బాబుకి తెలుగుదేశంపార్టీ, 70లక్షలమంది కార్యకర్తలుకూడా అభినందనలు తెలియచేస్తున్నారు. మీవెన్నులో చలిరావడంలా నిజంచెప్పండి సజ్జల రామకృష్ణ, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చెప్పండి, దిక్కుతోచని స్థితిలో లేరు మీరు ఈరోజున రాష్ట్రవ్యాప్తం గా ఆబిడ్డకు మద్ధతు పలకడంకోసం, సంఘీభావం తెలియచేయడంకోసం 173 నియోజకవర్గాల్లో ఈరోజున సంఘీ భావ పాదయాత్రలుజరిగితే, మీపరిస్థితి ఏమిటో మీకు అర్థమైంది. మీ భవిష్యత్ ఏమిటో మీకు అర్థమైంది. ఆ బిడ్డ జనవరినెలలో 27వతేదీన బయలుదేరి నప్పుడు ఎంత ఎగతాళి చేశారండీ ఎంత అవహేళనచేశారండీ మీరు మీరు అని ప్రశ్నించారు. అందుకే పరిశుద్ధ గ్రంథం బైబిల్లో చెబుతారు. నిషేధించిన రాయి, నిరాకరించిన రాయి, వద్దనుకున్న రాయి, మూలకు తలరాయిగా మారు తుందని ఆ ప్రభువైన ఏసుక్రీస్తు చెప్పడం జరిగింది. అలితనే ఇవాళ మీరు ఎవరి నైతే ఎగతాళిచేశారో, ఎవరినైతే అవమానించాలి అనుకున్నారో, ఎవరి పాదయాత్రకు అడుగడు గునా, అడుగడు గునా, అడ్డంకులు సృష్టిందారో, పాదయా త్ర జరకకూడదని అధికారులు, పోలీసుల సాయంతో అడ్డంకులు సృష్టించారో, ఆబిడ్డ ఒక అగ్నికణికగా మారి, ఒక అగ్నిగుండంగా మారి, ఒక నిప్పుకణికగా మారి, మీ పార్టీని దగ్ధంచేయడానికి సిద్ధపడుతున్నారని ఆయన హెచ్చరించారు. ఈ 300రోజులు, 2,740కిలోమీటర్లు నడిచి పూర్తైతే మీ పని అవుట్ జగన్మో హన్ రెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి. మీ నాలుగేళ్లపరిపాల నలో ఈరోజున, మీరు అధికారంలోకి వచ్చిన తర్వాత, రాష్ట్రాన్ని మూడుదశాబ్దా లు, అంటే 30 సంవత్సరాలు వెనక్కుతీ సుకెళ్లారు. అభివృద్ధిలేదు రాష్ట్రంలో, సంక్షేమంలేదు రాష్ట్రంలో. బిడ్డల భవిష్యత్ అగమ్యగోచరంగా ఉంది. అన్నివర్గాల ప్రజలు ఈసడించుకుంటున్నారు. ఏమిటి మా భవిష్యత్.. ఏమిటి మా బిడ్డల పరిస్థితి.. చదువుకుంటున్న మాబిడ్డలకు ఏదైనా దారి ఉందా ఈ రాష్ట్రంలో అడుగుతుంటే లేదు అని మీరు సమా ధానం చెప్పారు. నేనున్నాను అని ముందు కు నడిచి, ఆబిడ్డలకు ఒక హామీ ఇస్తున్నారు మా నాయకుడు లోకేశ్ బాబు అని చెప్పి నేను తెలియచేస్తున్నా. ఈరోజున యువత ఆయనవెంట పరుగులుతీస్తుంటే మీ గుండెల్లో రైళ్లు పరిగెత్తడంలా? పొద్దున్నేఅంతమంది వచ్చి, బిడ్డలందరూకూడా ఆయనతో ముచ్చటిస్తుంటే, ఆయనతో సెల్ఫీలు దిగుతుంటే, ఆయనపాదయాత్రలో పరుగులుతీస్తుంటే, మీ గుండెల్లో రైళ్లు పరిగెత్తి, మీకు కంగారుపట్టడం లా? తెలియని వణుకుపుట్టడంలా మీకు? అది నారాలోకేశ్ పాదయాత్ర ఫలితం అనినేను తెలియచేస్తున్నా, ప్రభావం అనితెలియ చేస్తున్నా. ఏమి అమ్మఒడి ఇస్తే సరిపో తుందా అండీ? ఉద్యోగస్తులకు జీతాలు లేకుండా, పెన్షనర్లకు పెన్షన్లు లేకుండా, ఏసంక్షేమపథకం లేకుండా, ఒక్క కిలోమీటర్ రోడ్డువేయకుండా, ఏవర్గానికి దళితులకు ఒక్కలోన్ ఇవ్వకుండా, ఎస్సీ ఫైనాన్స్ కార్పొరేషన్ మూతపెట్టి, మాదిగ కార్పొరే షన్ ను మంటగలిపి, రెల్లిలకు దిక్కులేనిదిగాచేస్తూ, అన్నిటికి అమ్మఒడి అనిపెడితే, ఆ అమ్మకూడా హ్యాపీగా లేదు ఈరోజున. అమ్మఒడి సంగతి దేవుడె రుగు, నాబిడ్డ భవిష్యత్ ఏమిటి అని అడుగుతుంది ఈరోజున? మీ దగ్గర అమ్మఒడి తీసుకున్నఆ తల్లి? అమ్మఒడి ఇచ్చి ఈరోజున బువ్వ పెడుతున్నావు.. రేపు ఆ బిడ్డ చదువుకొని బయటకువస్తే వాడికి ఉద్యోగం ఇవ్వగలవా? ఆదిశలో మీరు ప్రయాణంచేశారా ముఖ్యమంత్రి? ఆ దిశలో మీరు ఏమన్నా ఆలోచన చేశారా? అనిచెప్పి నేను అడుగుతున్నా, అందుకే మీదగ్గర అమ్మఒడి తీసుకున్న అమ్మకూడా నాబిడ్డ భవిష్యత్ నాకుముఖ్యం , నా బిడ్డ చదువుకుని కాలేజ్ నుంచి బయటకువచ్చేటప్పటికి వాడికోసం ఒకఉద్యోగం ఎదురు చూడాలి.. అది చంద్రబాబు నాయుడి గారి వల్లేసాధ్యం. ఆయనబిడ్డ నారాలోకేశ్ వల్లేసాధ్యమని చెప్పికూడా నేను తెలి యచేస్తున్నా. కాదనిచెప్పే ధైర్యముందా? మీరు ఓపెన్ డిబేట్ కువస్తారా? మీ దుంపలుతెగ ఇన్నిసార్లు అడుగుతున్నా ఓపెన్ డిబేట్ కు మాత్రంరారు. ఆ బిడ్డ ధైర్యాన్నిఇస్తున్నాడు యువతకు, నేను ఉన్నాను అండగా.. మీ భవిష్యత్ నాకు ఇవ్వండి, నా చేతుల్లో పెట్టండి. బ్రహ్మండమైన భవిష్యత్ మీకు ఇస్తాను.

ఈ అరాచకపాలనని తరిమికొడదాం..ఈ అరాచకశక్తుల్ని తరిమికొడదాం.. ఈ అవినీతిపరుల్ని తరిమికొడదాం. ఈ ఫ్యాక్షనిస్టుల్ని తరిమికొడదాం.. ఈ పాలె గాళ్లని ఇక్కడినుంచి బంగాళాఖాతంలో కలుపుదామ ని. ఆబిడ్డ అంటుంటే యువత అంతాకూడా రేపు మాకు భవిష్యత్ ఇచ్చేది నీవే అంటూ లోకేశ్ వెంటపరుగులు తీస్తున్నవాస్తవాన్ని జగన్మోహన్ రెడ్డిగారు అర్థంచేసుకోండి అనిచెప్పికూడా తెలియచేస్తున్నాను. యువత భవిష్యత్ మిణుకుమిణుకు మంటున్న దీపం. ఏక్షణంలోనైనా ఆరిపోతుంది. మిణుకుమిణుకు అని కొడగట్టడానికి సిద్ధంగా ఉన్నదీపానికి తనపాదయాత్ర ద్వారా రెండుచేతులు అడ్డుపెట్టి, ఆ దీపాన్ని ఆరిపోకుండా చూచి, యువతకు భవిష్యత్ ఇస్తా నని ముందుకునడుస్తున్న యువనాయకుడిని ఈరోజున అన్నివర్గాలప్రజలుకూడా ఎస్సీలు కావొచ్చు, బీసీలుకావొచ్చు, యువత కావొచ్చు, వృద్ధులుకావొచ్చు, మహిళలుకావొచ్చు, చంటిబిడ్డలు కావొచ్చు, అందరూకూడా ఆ బిడ్డకు మద్ధతుతెలుపుతున్నారు. ఆ బిడ్డ ఈరోజు న 1260 కిలోమీటర్లు 100రోజుల్లో పూర్తిచేసుకున్న నేపథ్యంలో, రాష్ట్రమంతా కూడా ఆ బిడ్డ కు జేజేలుపలుకుతున్నారనే వాస్తవాన్ని గ్రహించాలని చెప్పికూడా ఈ గౌరవ ముఖ్యమంత్రికి నేను తెలియ చేస్తున్నాను. ఇంకాకొద్దిసమయం ఉంది మీకు. ఈకొద్దిసమయంలో అయినా ప్రజాహితపాలన సాగించడానికి ప్రయత్నం చేయండి అనిచెప్పికూడా తెలియచేస్తూ, మీకున్న కొద్దిపాలన, మీకున్న తెలివితేటలు, మీకున్నసమయం ఇదంతాకూడా, మీ బాబాయ్‌ని హత్య చేసిన మీ తమ్ముడిని రక్షించుకోవడం కోసం ఉపయోగిస్తున్నారు తప్పితే, ప్రజాహితం కోసంకానీ, రాష్ట్రభవిష్యత్ కోసం కానీ, బిడ్డలభవిష్యత్ కోసంకానీ, దళితులసంక్షేమంకోసం కానీ, అట్టడుగు వర్గాల అభివృద్ధికోసంకానీ ఏరకాన కూడా మీరుఆలోచించడం లేదని చెప్పి కూడా తెలియచేస్తున్నాను. ఈరోజున దళితవర్గాలు అందరూకూడా లోకేశ్ బాబువెంట పరుగులు తీస్తున్నారుసార్, ముఖ్యమంత్రిగారు. మాకుదిక్కునీవే, మా భవిష్యత్ నువ్వే, మేం విదేశాల్లో చదువుకో వాలి అంటే మీరు అధికారంలోకి రావాలి, జగన్మోహన్ రెడ్డిగారు రద్దుచేసిన ఆ 27 పథకాలు మరలా అమల్లోకి రావాలంటే, బాబూ లోకేశ్ బాబు మీరు అధికా రంలోకి రావాలి. బీసీవర్గాలు మాకు మరలా తిరిగి ఈరాష్ట్రంలో ఆదరణ దక్కాలంటే, మీరు అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారు. మహిళలుగానీ, వివిధవర్గాలుగానీ, ఎంప్లాయీ స్ గానీ, అందరూ కూడా అందరూ ఒకప్రశాంతమైన వాతా వరణాన్ని, శాంతిభద్రతలు సజా వుగా ఉండాలంటే చంద్రబాబు, తెలుగు దేశం పార్టీ అధికారంలో ఉండాలి. మీ ఆస్తుల కు, మీ ధన,మాన, ప్రాణాలకు, రక్షణ కావాలంటే చంద్రబాబు అధికారంలోకి రావాలి. ఈ పార్టీ అధికారంలో ఉండగా, మీ ధన, మానప్రాణాలకు రక్షణఉండదు. ఈ పోలీస్ వ్యవస్థ, జగన్మోహన్ రెడ్డి అధీనంలో ఉన్నఈ పోలీస్ వ్యవస్థ వల్ల మీకుఏమాత్రం రక్షణ ఉండదు అని చెప్పికూడా తెలియచేస్తూ, ఆ బిడ్డ పాదయాత్రను మీరుందరూ కూడా మనస్పూర్తిగా మద్ధతుపలుకుతున్న మీఅందరికీకూడా తెలుగుదేశంపార్టీ అధినేత నారాచంద్రబాబు నాయుడి తరుపున, మా తెలుగుదేశంపార్టీ తరుపున ప్రజలందరూకూడా ఆ బిడ్డను ఆశీర్వ దిస్తున్న ఆశీర్వదించబోతున్న అందరికీకూడా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియచేస్తు న్నాను. బాబూ, నారాలోకేశ్ బాబు మీరు ఏమీ ధైర్యంగా, ఇంకా ముందుకు వెళ్లండి. రెట్టింపు అయిన ఉత్సాహంతో ముందుకెళ్లండి. విజయంమీదే తప్పకుండా మీరు ఒక నిప్పుకణికగా మారి, ఒక అగ్నిగుండంగామారి, ఈ అవినీతిపాలనకు స్వస్తిపలుకు తారని కూడా తెలియచేస్తూ, ఈరోజున ఒక భువనేశ్వరిదేవిగారు, లోకేశ్ బాబు తల్లి, నేనుటీవీల్లో చూశా, 100రోజులు, తననువిడిచి, భార్యాబిడ్డల్ని విడిచి, పాదయాత్రచేస్తూ, పండులాగుండే తనకొడుకు, వడలి పోయిన ముఖంతోటి, బొబ్బలెక్కినకాళ్లతోటి, తగ్గిపోయిన శరీరం తోటి, కళ్లకింద నల్లగా మ చ్చలొచ్చి, ఆ బిడ్డనుచూచిన ఆతల్లి హృదయం విలవిల్లాడిపోయింది. ఆమెకళ్లతోటే కొడుకు ని పలకరించింది ఏమిటీ నీకీఖర్మ అన్నట్లుగా చెప్పాడు ఆ బిడ్డ ఇదేంఖర్మ రాష్ట్రానికి పట్టిందమ్మా, రాష్ట్రానికి పట్టిన ఆఖర్మను వదిలించేంత వరకు, నేను బాధపడతా.. మీరు బాధ పడవద్దు, నేనుకష్టపడతా.. మీరు బాధ పడవద్దు, నేను ఈరోజున కష్టపడుతున్నది నాకోసం కాదు, మీకోసంకాదు, మన కుటుంబంకోసంకాదు, ఈ రాష్ట్రభవిష్యత్ కోసం, ఈరాష్ట్ర యువతకు మంచి భవిష్యత్ యువ్వడంకోసం. ఎంతోమంది చంటిబిడ్డలు, చదువుకునే పిల్ల లు, యువత, అందరూకూడా నావెంట పరుగులుతీస్తున్నారు, వారందరి రుణం తీర్చుకోవ డంకోసం నేనింకా, 300 రోజులు నడవాలమ్మా, 2,740 కిలోమీటర్లు నడవాలమ్మా, మీ ఆశీస్సులు నాకుకావాలి, మీరు అధైర్యపడవద్దు, ధైర్యంగా వెళ్లిరండి అని ఆ తల్లికి వీడ్కోలు చెబు తున్న ఆ బిడ్డను మీరందరూ ఆశీర్వదించాలి.. దీవించాలి అని తెలియచేస్తూ, టిడిపి సంపూర్ణంగా మీకుమద్ధతుఇస్తోందని చెప్పి తెలియ చేస్తూ, ఈబిడ్డను ఆశీర్వదించండి అని కూడా కోరుకుంటున్నాము.

ఈ అరాచకపాలన, ఇక్కడినుంచి రాష్ట్రంనుంచి వెళ్లేంతవరకుకూడా తరిమి తరిమి కొడతారు, అందుకుఅందరూ నడుంబిగిస్తారు అనిచెప్పికూడా తెలియచేస్తూ, మరొక్క సారి మీకు కృతజ్ఞతలు, అభినందనలు తెలియచేస్తున్నానన్నారు.

# సమాజం గురించి ఆలోచించి, అవసరాలు తీర్చేది బీసీలే !

## టిడిపి బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొల్లు రవీంద్ర





సమాజ అవసరాలు తీర్చేది బీసీలే. కానీ నిత్యం సమాజం గురించి ఆలోచించి, మన గురించి మనం ఆలోచించడం మర్చిపోయినందునే.. ఆర్థికంగా సమాజికంగా, రాజకీయంగా వెనుకబడిపోయాం. ఎన్టీఆర్ చొరవ, రాజకీయ రిజర్వేషన్ల కారణంగా కొన్ని కులాలు రాజ్యాధికారం దిశగా అడుగులు వేశాయి. చంద్రబాబు సాధికార సమితుల ఏర్పాటుతో అల్పసంఖ్యాకులుగా ఉన్న కులాలకు కూడా రాజకీయ ప్రాధాన్యం కల్పించే అవకాశం వచ్చింది.

పంచాయతీల నుండి చట్ట సభల వరకు ప్రాధాన్యం దక్కని ప్రతి కులానికీ ఇకపై అవకాశం కల్పించే లక్ష్యంతోనే సాధికార సమితుల్ని ఏర్పాటు చేసినట్లు తెలుగుదేశం పార్టీ బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు, పొలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ఈ మేరకు తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి అధ్యక్షతన శాలివాహన, భట్రాజ, మేదర, జంగం, బొందిలి, కృష్ణ బలిజ/పూసల బలిజ సాధికార కమిటీ సభ్యుల శిక్షణా తరగతుల కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు కొల్లు రవీంద్ర మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి బీసీలు తెలుగుదేశం పార్టీతోనే ఉన్నారు. మధ్యలో జగన్ రెడ్డి, ఆయన తండ్రి బీసీలను టీడీపీకి దూరం చేసే కుట్ర చేసినా ఫలించలేదు. అందుకే ఇప్పుడు కులాలుగా విడగొట్టి బీసీలను మోసం చేసేందుకు జగన్ రెడ్డి సిద్ధమయ్యాడు. రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతోంది. రాక్షసుడిని మించిన జగన్ రెడ్డిని ఎదుర్కోవడానికి బీసీలంతా ఏకం కావాలి. బీసీలను బానిసల్ని చేద్దామని జగన్ రెడ్డి ప్రయత్నిస్తున్నాడు. బీసీల పథకాలు రద్దు చేశాడు. వ్యాపారాలను దెబ్బతీస్తున్నాడు. ఆస్తులు స్వాధీనం చేసుకుంటూ అణచివేస్తున్నాడు. ప్రశ్నించిన వారిపై తప్పుడు కేసులు పెట్టి, దాడులకు దిగి వేధిస్తున్నాడు. బీసీల ఐక్యత ఎలా ఉంటుందో.. బీసీలంతా ఏకమైతే ఎలా ఉంటుందో జగన్ రెడ్డికి చూపించాలి. తొక్కిపట్టి నారతీయాల్సిన సమయం ఆసన్నమైంది. చంద్రబాబు విజన్ ఎలా ఉంటుందో.. నాటి విజన్ 2020 చూస్తేనే అర్థమవుతుంది. అప్పట్లో విజన్ 2020 అంటే అందరూ నవ్వుకున్నారు. అప్పటి పాలకులు అసెంబ్లీలో వెటకారం చేశారు. కంప్యూటర్లు వడ్లు పండిస్తాయా, అన్నం పెడతాయా అన్నారు. నాడు వెటకారం చేసిన అదే విజన్ 2020 ఇప్పుడు హైదరాబాద్‌ను ప్రపంచంలోనే రిచెస్ట్ సిటీల్లో 65వ స్థానంలో నిలిపింది. అదే స్ఫూర్తితో ఇప్పుడు విజన్ 2047 అన్నారు. ఫార్ములా పి-4తో రాష్ట్రాన్ని సుసంపన్నం చేసేందుకు సంకల్పం తీసుకున్నారు. చంద్రబాబు లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చి రాళ్లు, రప్పలతో నిండిన ప్రాంతాలను సైతం సస్యశ్యామలం చేశాడు. ఎడారి అన్న ప్రాంతాల్లో సిరులు పండించాడు. కంపెనీలు తీసుకురావడం, స్కిల్ డెవలప్ చేయడం ద్వారా స్థానిక యువతకు ఆర్థికంగా అండగా నిలిచే అవకాశం వస్తుందని ఆలోచిస్తున్నారు. చంద్రబాబు ఆశయ సాధనలో మనం కూడా భాగస్వాములవుదాం. గ్రామస్థాయిలో బీసీ కులాల్లోని సమస్యలు గుర్తించి, వారిని ఆదుకోవడానికి ఏం చేయాలో నివేదిక తయారు చేద్దాం. ఆ నివేదిక ఆధారంగా మనం ముందుకు వెళ్దాం.

చంద్రబాబుతోనే రాష్ట్రం సుసంపన్నం అవుతుందని మనం నిరూపిద్దాం. జగన్ రెడ్డి ఎంతటి దుర్మార్గుడంటే.. సొంత చిన్నాన్నను చంపి చంద్రబాబుపై నెట్టాడు. పింక డైమండ్ అన్నాడు. డీఎస్సీల ప్రమోషన్లలో అక్రమాలన్నాడు. పోలవరం, అమరావతి, ఇలా ఒక్కటేమిటి. అడ్డగోలుగా అన్ని రకాలుగా సోషల్ మీడియా వేదికగా తప్పుడు ప్రచారాలు చేశాడు. చొక్కా చినగకుండా హత్యాయత్నం అంటూ కోడికత్తి డ్రామా ఆడాడు. ఇప్పుడా కోడికత్తి డ్రామా బట్టబయలైంది. తల్లి చెల్లిని గెంటేశాడు. రోడ్డెక్కితే పరదాలు కప్పుకుని తిరుగుతాడు. ఇంట్లో ఉన్నా.. ఏం జరుగుతుందోననే భయంతో ఒక్కడే తలుపులు వేసుకుని దాక్కునే దిక్కుమాలిన స్థితికి జగన్ రెడ్డి వచ్చాడు. ఇలాంటి దుర్మార్గుడిని ఓడించినప్పుడే బీసీలుగా మన జన్మకు సార్థకం లభిస్తుందని పేర్కొన్నారు.

జాతీయ క్రమశిక్షణా సంఘం సభ్యులు, సాధికార సంఘాల కో-ఆర్డినేటర్ గుంటుపల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీతోనే బీసీలకు రాజ్యాధికారం దక్కింది. తెలుగుదేశం పార్టీ ఏర్పాటవ్వకుంటే.. ఇప్పటికీ మనం వెనుకబడిన వర్గాలుగా, ఓటర్లుగా మాత్రమే మిగిలేవాళ్లం. ఎన్టీఆర్ తీసుకున్న చొరవ, చంద్రబాబు ప్రోత్సాహంతో కొన్ని కులాలు చట్టసభల్లో అడుగు పెట్టాయి. జగన్ రెడ్డి వచ్చాక స్వాతంత్ర్యానికి ముందున్న పరిస్థితులు మళ్లీ బీసీలు ఎదుర్కొనాల్సి వస్తోంది. ఇప్పటికైనా అందరం ఏకమై పోరాటం చేద్దాం. జగన్ రెడ్డి అరాచక పాలనకు చరమగీతం పాడుదాం అన్నారు.

టీడీపీ నాలెడ్జి సెంటర్ ఛైర్మన్ గురజాల మాల్యాద్రి మాట్లాడుతూ వ్యవసాయంలో కలుపు తీయకుండా ఎంత మేలుజాతి విత్తనాలు తెచ్చినాటినా ప్రయోజనం ఉండదు. అదే విధంగా రాజకీయాల్లో ఉన్నందున జగన్ రెడ్డి చేసిన ద్రోహం, దగాను ప్రజలకు తెలియజేయకుండా మనం ఎన్ని చెప్పినా ప్రయోజనం ఉండదు. మంత్రులిచ్చాను అంటున్న జగన్ రెడ్డిని 16,800 పదవులు లాక్కున్న విషయం గురించి ప్రశ్నించండి. సంక్షేమ పథకాల గురించి మాట్లాడితే.. రద్దు చేసిన 30 బీసీ పథకాల సంగతేంటి అని అడగండి. కార్పొరేషన్ ఛైర్మన్ల నియామకం గురించి మాట్లాడితే.. ఎంత మందికి రుణాలిచ్చారని ప్రశ్నించండి. సబ్ ప్లాన్ ఏమైంది, రూ.75వేల కోట్లు ఎందుకు మళ్లించారని నిలదీయండి. మంత్రులుగా నియమించామని చెబుతన్న జగన్ రెడ్డి.. వారిపై రెడ్లను షాడోలుగా నియమించడాన్ని ఎలుగెత్తి చాటండి. గజదొంగ జగన్ రెడ్డి చంద్రబాబుపై నిందలేస్తే ఊరుకునేది లేదనేలా తిరుగుబాటు చేయాలి. పేదల్ని ధనవంతుల్ని చేయడమే లక్ష్యంగా చంద్రబాబు అడుగులు వేస్తుంటే.. పేదల్ని పేదలుగా ఉంచి, వారితో ఓట్లు వేయించుకుని తాను గద్దెనెక్కి డాన్సులు చేయాలని జగన్ రెడ్డి ప్రయత్నిస్తున్నాడు. ఎన్నికల్లో తెలుగుదేశాన్ని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పని చేయాలి. పదవి వచ్చిన వారు కిందనుండే వారిని ఆర్థికంగా సుసంపన్నుల్ని చేయాలి. అందరం కలిసి అడుగేస్తేనే రాష్ట్రం బాగుపడుతుందని గుర్తెరగాలి అని పేర్కొన్నారు. టీడీపీ మానవ వనరుల విభాగం సభ్యుడు ఎస్.పి.సాహెబ్ మాట్లాడుతూ..

చంద్రబాబు తన అనుభవంతో బీసీలందరినీ ఏకం చేయాలని భావించి బీసీ సాధికార సమితులకు రూపకల్పన చేశారు. నాయకత్వాన్ని పెంచడం, బీసీల్లో రాజకీయ అవకాశాలు పెంచేలా చర్యలు తీసుకున్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి బీసీలకు జరిగిన అన్యాయం కంటే.. జగన్ రెడ్డి నాలుగేళ్ల పాలనలో జరిగిన అన్యాయమే ఎక్కువ. జనాభాలో 50శాతం ఉన్నప్పటికీ నిధులు సాధించుకోవడంలో వెనుకబడ్డాం. టీడీపీ భూములిచ్చింది. సబ్ ప్లాన్ తో నిధులిచ్చింది. కానీ ఇప్పుడు నిధులు లేవు. భూములు లాక్కుంటున్నారు. బీసీలు ఏకమైతే జగన్ రెడ్డికి చుక్కలు కనిపిస్తాయని తెలిసే కులాల వారీగా విడగొట్టి నకిలీ కార్పొరేషన్లు పెట్టాడు. సంక్షేమ పథకాలు రద్దు చేసి, నిధులు మళ్లించడం బీసీ ద్రోహం కాదా అని ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీ బీసీ విభాగం సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గంజాం రాఘవేంద్ర మాట్లాడుతూ.. ప్రస్తుతం సోషల్ మీడియా విప్లవం నడుస్తోంది. మనం చేసే కార్యక్రమాలను నలుగురికి చేరవేయకుంటే మనం చేసినట్లు ఎలా తెలుస్తుంది. జగన్ రెడ్డి చేస్తున్న అరాచకాలు ప్రజలకు వివరించడానికి, తెలుగుదేశం చేసిన అభివృద్ధిపై స్పష్టత ఇవ్వడానికి సోషల్ మీడియా అతిపెద్ద ఆయుధం అన్నారు. సంక్షేమం పేరుతో జగన్ రెడ్డ చేస్తున్న అన్యాయాన్ని, ఆగడాలను వివరిద్దాం. గతంలో అరకు అంటే కేరాఫ్ కాఫీ అనే పరిస్థితి నుండి.. నేడు కేరాఫ్ గంజాయి అనే పరిస్థితిక తీసుకొచ్చారు. యువతను, శ్రామికుల్ని, రైతుల్ని చంపుతూ.. యువజన శ్రామిక రైతు పార్టీ అని పేరు పెట్టుకునే అర్హత ఉందా? ఇవన్నీ ప్రజల్లోకి తీసుకెళ్లాలి. సోషల్ మీడియాలో మన ఫోటో పెట్టామా వదిలేశామా అని కాకుండా.. పోస్టుతో పాటు హ్యాష్ ట్యాగ్ తప్పనిసరిగా వాడాల్సిందిగా సూచించారు. ఓటర్ జాబితా పరిశీలకులు కోనేరు సురేష్ మాట్లాడుతూ.. మనం ఎన్ని రకాలుగా పోరాటం చేసినా ఓటర్ జాబితాను పరిశీలించుకోకుంటే తీవ్రంగా నష్టపోతాం. గత ఎన్నికల సమయంలో ఓటర్ జాబితాల విషయంలో జాగ్రత్త తీసుకోకపోవడంతోనే అధికారాన్ని కోల్పోయాం. వచ్చే ఎన్నికల్లో గత పరిస్థితులు మళ్లీ ఎదురవ్వకుండా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉంది. 2014 ఎన్నికల్లో మనకు అనుకూలంగా ఉన్న మండలాలు, గ్రామాల్లో 2019 ఎన్నికల్లో ఓట్లు పడకపోవడానికి మనం ఓటర్ వెరిఫికేషన్ చేసుకోకపోవడమే ప్రధాన కారణం అన్నారు.

ఈ ఎన్నికల్లో అలాంటి తప్పిదాలు జరగకుండా చూసుకుంటే గెలుపు మనదేనని తెలిపారు.

కార్యక్రమంలో సాధికార సంఘాల కో-ఆర్డినేటర్ దేవళ్ల మల్లికార్జునరావు, శాలివాహన సాధికార సమితి కన్వీనర్ మదనపు పోతులయ్య, భట్రాజ సాధికార సమితి కన్వీనర్ ప్రసన్నాంజనేయరాజు, మేదర సాధికార సమితి కన్వీనర్ ధూళిపాళ్ల యేసుబాబు, జంగం సాధికార సమితి కన్వీనర్ ఉమాకాంత్, బొందిలి సాధికార సమితి కన్వీనర్ భాను సింగ్, కృష్ణ బలిజ/పూసల బలిజ సాధికార సాధికార సమితి కన్వీనర్ కావేటి వేణుగోపాల్, ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

చైతన్యరథం

# చక్రపాణి అవినీతి బాగోతాన్ని, చేతగానితనాన్ని ప్రజలకు తెలియజేసిన లోకేష్ : బుడ్డా రాజశేఖర్‌రెడ్డి

"యువగళం పాదయాత్రలో భాగంగా శ్రీశైలంలో నిర్వహించిన బహిరంగసభలో స్థానిక వైసీపీ ఎమ్మెల్యే చక్రపాణిరెడ్డి అవినీతి బాగోతాన్ని, మాటతప్పిన ఆయన చేతగానితనాన్ని ప్రజలకు లోకేశ్ ప్రజలకు తెలియచేశారని శ్రీశైలం టీడీపీ ఇన్ ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి అన్నారు. ఆక్రమంలో ఆయన చక్రపాణిరెడ్డిని చీటింగ్ చక్రపాణి అన్నారు. లోకేశ్‌ను లోఫర్ అనేంతటివాడి వయ్యావా చక్రపాణిరెడ్డి? జగన్ అండతో ప్రజలసొమ్ము, భూములు కొట్టేసిన నీకు కొవ్వు బాగాఎక్కువైంది. దాన్ని ఎలా కరిగించాలో మాకుబాగాతెలుసు. ప్రజల్ని మోసంచేసినవ్యక్తిని చీటింగ్ చక్రపాణి అంటే దానిలో తప్పేముంది. శ్రీశైలం నియోజకవర్గ ప్రజ లకు గతంలో చక్రపాణిరెడ్డి ఇచ్చిన హామీల్ని లోకేశ్ ఎత్తిచూపడం తప్పెలా అవుతుందని చక్రపాణిరెడ్డి ఎందుకంత అహంకారంతో హద్దులుమీరి మాట్లాడుతున్నాడు? తాను ప్రజలకు ఇచ్చినహామీల్లో ఎన్నినెరవేర్చాడో సమాధానంచెప్పాలని. కనీసం 5శాతమైనా నెరవేర్చావా అని గతంలో తానువలు సందర్భాల్లో చక్రపాణిరెడ్డిని ప్రశ్నించాను. నాకు ఏనాడు ఆయన సమాధానం చెప్పిందిలేదు. గడపగడపకు అనే కార్యక్రమంలోకూడా ప్రజలముందుకు వెళ్లేధైర్యంలేక, ఊళ్లలో ఎక్కడో ఒకచోట ఆడి, కార్యక్రమాన్ని మమ అనిపించాడు. మందిమార్బలంతో పనిలేకుండా నేరుగా మనిద్దరమే ప్రజలముందుకు వెళ్దామని చక్రపాణిరెడ్డికి నేను గతంలో సవాల్ చేశాను. దానికి కూడా ఆయన స్పందించలేదు. వైసీపీ మేనిఫెస్టో కాకుండా తాను స్థానికంగా ఇచ్చిన హామీలపై అనేకసార్లు చక్రపాణిరెడ్డిని నిలదీసినా, ఆయన ఏనాడు స్పందించలేదు. అలాంటి వ్యక్తి లోకేశ్ గురించి ఇష్టానుసారం మాట్లాడ తాడా? ప్రజల్ని మోసగించిన వాడిని ఛీటర్ అనక ఏమంటారు చక్రపాణిరెడ్డి? వర్ధన్ బ్యాంక్ ముసుగు లో ప్రజలసొమ్ము రూ.8కోట్లు కొట్టేసిన నువ్వు ఛీటర్ కాక, నిజాయితీపరుడివా? చక్రపాణిరెడ్డిని ఛీటింగ్ చక్రపాణిరెడ్డి అనకూడదా? దానిపై ఆయన మాట్లాడుతూ, తాను గతంలో తెలుగుదేశంపార్టీలో 6ఏళ్లుఉన్నానని. ఛీటర్ని అనితెలిస్తే ఎందుకు ఉంచారని ప్రశ్నించాడు. చంద్రబాబుగారు నీలాంటి వాళ్లను నమ్మి, ప్రజలకోసం మారతారని చెప్పి ఆదరించారు. ఎక్కడు న్నా నీబుద్ధిమారలేదుకదా చక్రపాణిరెడ్డి. టీడీపీలో ఉంటే దోపిడీచేయడం కుదరదని, ప్రజలకు సేవచేయాల్సి వస్తుందని నువ్వే వద్దనుకొని వెళ్లిపోయావు. వర్ధన్ బ్యాంక్ ను ప్రారంభించింది నీ పార్టీవాళ్లుకాదా చక్రపాణిరెడ్డి? వర్ధన్ బ్యాంక్ శిల్పాబ్యాంక్ అని చెప్పింది నువ్వుకాదా? నిన్ను నమ్మి ఆ బ్యాంకులో డిపాజిట్లు కట్టిన ప్రజల్ని మోసగించింది నువ్వు. నీ మనుషులు కాదా చక్రపాణి రెడ్డి? రూ.50వేలు డిపాజిట్ చేస్తే సంవత్సరంలో ఎక్కడైనా రూ.లక్ష ఇస్తారా. ప్రజల్ని మోసగించడానికే చక్రపాణిరెడ్డి తనమనుషులతో వర్ధన్ బ్యాంక్ ప్రారంభించింది నిజంకాదా? పేదలఆశని, వారి అవసరాల్ని సొమ్ముచేసుకొని శ్రీశైలం నియోజకవర్గంలో రూ.30లక్షలవరకు ప్రజలనుంచి డిపాజిట్లు సేకరించారు. జిల్లావ్యాప్తంగా దాదాపు రూ.8కోట్లు సేకరించారు. బ్యాంకు దివాలాతీస్తే ప్రజలసొమ్ము కొట్టేసినవారిపై చక్రపాణిరెడ్డి ఏంకేసులు పెట్టించాడు? ప్రజల్ని మోసగించినవారిని శిక్షించారా? తనమనుషులతో చక్రపాణిరెడ్డి నాటకాలు ఆడించి, ప్రజలసొ మ్ము తానేకొట్టేసి, మరలాబ్యాంకుకు తనకు సంబంధం లేదని అనడం ఎవరిని ఏమార్చడానికి? వర్ధన్ బ్యాంక్ ముసుగులో ప్రజల సొమ్ము కాజేసి, మరలా తనకేం సంబంధం అని బుకాయిస్తు న్న చక్రపాణిరెడ్డి ఆటకట్టిస్తాం. టీడీపీప్రభుత్వం రాగానే ప్రజల్ని మోసగించి కొట్టేసిన సొమ్ముని చక్రపాణి రెడ్డి నుంచి కక్కిస్తాం.

క్యారెక్టర్ అనే పదానికి అర్థం.. దాని స్పెల్లింగ్ నీకు తెలుసా చక్రపాణిరెడ్డి? పీఏ రాసిచ్చింది చదివే ముందు అర్థాలు తెలుసుకో. తనక్యారెక్టర్ గురించి చక్రపాణిరెడ్డి మాట్లాడాడు. క్యారెక్టర్ అనేపదానికి స్పెల్లింగ్, మీనింగ్ అతనికి తెలుసా అని ప్రశ్నిస్తున్నా. పీఏ ఏదో రాసిస్తే అదిచదవడంకాదు చక్రపాణిరెడ్డి. క్యారెక్టర్ అంటే ఏమిటో తెలుసుకో. నీకు క్యారెక్టర్, దమ్ము, ధైర్యం ఉంటే వర్ధన్ బ్యాంక్ బాగోతంపై సీబీఐ విచారణజరిపించాలని కోరుతూ ఎమ్మెల్యే హెూదాలో నువ్వే మీ ముఖ్యమంత్రికి. కేంద్రప్రభుత్వానికి లేఖ వ్రాయి. సీబీఐ విచారణకోరుతూ లేఖవ్రాసే దమ్ము ఉందా చక్రపాణిరెడ్డి నీకు? వర్ధన్ బ్యాంక్ డిపాజిట్ దారుల్లో 80శాతంమంది ఎస్సీ,ఎస్టీలే. దళితులు, గిరిజనులు,ఇతర వర్గాల్లోని పేదల్ని మో సగించి, వారిసొమ్ము కాజేసిన నీబాగోతాన్ని ప్రజలముందు పెట్టేరోజు దగ్గర్లోనే ఉంది చక్రపాణిరెడ్డి . కర్నూలుజిల్లాలో వైసీపీఎమ్మెల్యేలను చంద్రబాబు కొన్నాడని మాట్లాడుతున్నావా చక్రపాణి రె డ్డి? బుడ్డా కుటుంబం అంటే కర్నూలుజిల్లా మొత్తంతెలుసు. నేను గతంలో వైసీపీలో గెలిచినా, నియోజకవర్గ అభివృద్ధి, ప్రజలకోసమే టీడీపీలో చేరాను. అంతేగానీ మమ్మల్ని కొనేధైర్యం ఎవరికీ లేదు. అమ్ముడుపోవడానికి మేం నీలాగా మోచేతినీళ్లు తాగేవాళ్లంకాదు చక్రపాణిరెడ్డి. నియోజకవర్గాన్ని అభివృద్ధిచేస్తాననే హామీ తీసుకున్నాకే నేను టీడీపీలోచేరాను. చంద్రబాబు కూడా ఇచ్చినమాటప్రకారం శ్రీశైలం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి ఇచ్చినమాట నిలబెట్టుకున్నారు. సిద్ధాపురం రిజర్వాయర్ పూర్తిచేశారు. సున్నిపెంటలో 3,500 కుటుంబాలకు పార్టీలకు అతీతంగా ఇళ్లపట్టాలు ఇచ్చాము. ఆత్మకూరు పట్టణానికి తాగునీటికోసం రూ.116 కోట్లతో పనులు ప్రారంభించారు. మీదిక్కుమాలినప్రభుత్వం వచ్చాకే ఆపనులు ఆపేసిం ది. ఆ పనులు ఎప్పుడు ప్రారంభించాము.. దానికి సంబంధించిన టెండర్లు ఎప్పుడు పిలిచామో తెలుసుకోకుండా, బుద్ధిలేకుండా చక్రపాణిరెడ్డి మాట్లాడుతున్నాడు. వెలుగోడు నుంచి లిఫ్ట్ పద్ధ తిలో ఆత్మకూరుకు తాగునీరు ఇవ్వాల్సిన ప్రాజెక్టును చక్రపాణిరెడ్డి, జగన్మోహన్ రెడ్డి మొండిగోడ లకే పరిమితంచేశారు. చక్రపాణిరెడ్డి టైమ్ అయిపోయింది. చంద్రబాబుగారు శ్రీశైలం నియోజకవర్గ ప్రజలకు ఇచ్చినహామీల న్నింటినీ నెరవేర్చారు. జగన్ వచ్చాక నియోజవ ర్గానికి ఏంచేశాడో స మాధానంచెప్పు చక్రపాణి? నీదగ్గర వేలకోట్ల అక్రమ సంపాదన ఉందేమో గానీ, బుడ్డా రాజశేఖర్ రెడ్డికి ప్రజలఅభిమానం, మద్దతుఉన్నాయని తెలుసుకో. ప్రశాంత్ కిశోర్ సర్వేలో జగన్మోహన్ రెడ్డి, చక్రపాణిరెడ్డికి సున్నాచుట్టాడు. వచ్చేఎన్నికల్లో తనకు టిక్కెట్ రాదనే, జగన్ మెప్పుకోసం చక్రపాణిరెడ్డి లోకేశ్ పై విమర్శలుచేస్తున్నాడు. జగన్ తానునమ్మిన ప్రశాంత్ కిశోర్ బృందంతో సర్వేచేయిస్తే ఆయన చక్రపాణిరెడ్డికి సున్నా చుట్టాడు. తనకు మరలా టిక్కెట్ రాదనే లోకేశ్ గురించి ఎక్కువగా మాట్లాడుతున్నాడు. చదువురాని చక్రపాణిరెడ్డికి మంత్రి పదవి కావాలా? మంత్రిపదవి తీసుకొని ఏం చేస్తావు చక్రపాణి రెడ్డి? జీవోలు ఇంగ్లీషులో ఉంటాయి.. అవి చదవడం వచ్చా? చక్రపాణిరెడ్డి లాంటి దరిద్రులు డబ్బుకు, అధికారానికి అమ్ముడు పోతారు గానీ, బుడ్డాకుటుంబం కాదు. బుడ్డాకుటుంబం ఎప్పు డూ ప్రజలపక్షమే. తనపని, తనపార్టీ అయిపోయింది కాబట్టే శిల్పా మరలా టిక్కెట్ కోసం ఏపార్టీ లో చేరాలా అని ఆలోచిస్తున్నాడు. చక్రపాణి రెడ్డికి సిగ్గు,శరం, దమ్ము, ధైర్యం ఉంటే గతంలో తాను విసిరినసవాళ్లపై ఎందుకు స్పందించలేదు? లోకేశ్ కమిట్ మెంట్ తో ప్రజలకోసం పాదయాత్రచేస్తున్నాడన్నారు. చక్రపాణిరెడ్డికి సిగ్గు,శరం, దమ్ము, ధైర్యం లేవు. ఎన్నిసార్లు సవాల్ విసిరినా ఏనాడు స్పందించ ని చక్రపాణిరెడ్డి లోకేశ్ గురించి మాట్లాడతాడా? లోకేశ్ ఒకక మిట్ మెంట్ తో పాదయాత్ర చేస్తు న్నాడు. ప్రజలకు మీ జగన్మోహన్ రెడ్డి, మీ వైసీపీప్రభుత్వం ఇచ్చిన హామీలేంటి.. అధికారంలో కి వచ్చాక చేస్తున్నదేమిటి? లోకేశ్ పాదయాత్ర జరగకుండా చూడటానికి మీరు, మీ ప్రభుత్వం ఎన్ని చేయాలో అన్నీచేసింది. ఆఖరికి ఆయనకు మైక్ కూడా ఇవ్వడానికి జగన్ వణికిపోయాడు . ఎండలు, వానలు ఏమీలెక్కచేయకుండా లోకేశ్ నిత్యం ప్రజల్లో ఉంటూ పాదయాత్ర చేస్తున్నాడు. లోకేశ్ కు లభిస్తున్న జనాదరణచూసి ఓర్వలేకభయంతో నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారు. చక్రపాణిరెడ్డి, జగన్ లాంటివారు రాజకీయాల్లో ఉండబట్టే ప్రజలు రాజకీయనేతల్ని నమ్మడం లేదు. నిజంగా ప్రజలకు సేవచేసేవారిని కూడా నమ్మడంలేదు. అధికారాన్ని అడ్డుపెట్టుకొని సంపాదించుకోవాలనే ఆశతో ప్రజల్ని మోసగించి, పదవులుపొందారు.



మీలాంటివారిని ప్రజలు ఎల్లకాలం నమ్మరు. ప్రజలమేలుకోసమే తాను పార్టీలకు అతీతంగా పనిచేశాను. ఇప్పుడు చక్రపాణిరెడ్డి పక్కనుండే చెంచాలకు కూడాసాయంచేశాను. అదీ బుడ్డా రాజశేఖర్ రెడ్డి అంటే. లోకేశ్ ను కలవాలి. ఆయనతో మాట్లాడాలి అనుకునేవారిని బెదిరిస్తారా? ఇప్పుడు బెదిరిస్తారు.. రేపు ఏంచేస్తారు? ఎంతకాలం బెదిరిస్తారు? వైసీపీలో ఉన్నా.. టీడీపీలో ఉన్నానేను ఎప్పుడైనాఇలా చేశానా? శ్రీశైలం దేవస్థానం ప్రాంగణంలో తాత్కాలిక దుకాణాలు పెట్టించింది నువ్వుకాదా? ఒక్కో దుకాణానికి రూ.3లక్షలు వసూలుచేయలేదా? శ్రీశైలం దేవస్థానాన్ని నీదోపిడీకేంద్రంగా మార్చుకున్నది నిజంకాదా చక్రపాణిరెడ్డి. అక్కడ పెత్తనం చేస్తున్నది నీ తాబేదారు కాదా? 2014 ఎన్నికలకు ముందు శ్రీశైలదేవస్థాన ప్రాంగణంలో ఎక్కడపడితే అక్కడ షాపులు ఉన్నాయా? ఇప్పుడు చక్రపాణిరెడ్డి, అతని తమ్ముడు భువనేశ్వర్ రెడ్డి, అతని అనుచరుడు రజాక్ కలిసి ఒక్కోదుకాణానికి రూ.3లక్షలచొప్పున తీసుకొని తాత్కాలిక దుకాణాలు ఏర్పాటు చేయించారు. బాధితులు బయటకు చెప్పడానికి భయపడుతు న్నారు. వర్ధన్ బ్యాంక్ వ్యవహారంలోకూడా బాధితులు భయపడే బయటకురాలేదు. చక్రపాణి రెడ్డి బాగోతాలు ఇలాచాలానే ఉన్నాయి. టీడీపీప్రభుత్వం వచ్చాక చక్రపాణిరెడ్డి ఎక్కడున్నా తీసు కొచ్చి బొక్కలో వేసేది వేసేదే. డబ్బుమదం, అధికార ముందన్న అహంకారంతో ఎగిరిపడవద్దని చక్రపాణిరెడ్డిని హెచ్చరిస్తున్నా. ఆత్మకూరులో చక్రపాణిరెడ్డి అనుచరుడు దేవస్థానం భూములు ఆక్రమించింది నిజంకాదా? ఎకరం రూ.2లక్షలకు నియోజకవర్గంలో ఎక్కడాభూమిలేదు. దేవస్థానంభూములు 250ఎకరాలుంటే, వాటిలో చక్రపాణి అనుచరుడు 40ఎకరాలు ఆక్రమించాడు. ఇంకా ఆక్రమించడానికి అక్కడే పాగా వేశాడు. ఇలాంటివి బయటకువస్తే చక్రపాణిరెడ్డి తూతూమంత్రంగా వారికి తనకు సంబంధం లేదంటూ ఉత్తుత్తిగా సస్పెండ్ చేస్తుంటాడు. ఇక్కడ ఉండే ఈయన చేసే సస్పెన్షన్లు అన్నీ ఉత్తు త్తివే. చక్రపాణిరెడ్డి కొవ్వు బాగాఎక్కువైంది. అతనికి లోకేశ్ దాకాఎందుకు..దాన్ని ఎప్పుడు, ఎలా బయటకు తీయాలో బాగాతెలుసు. రాజకీయాల్లో ఉండే విలువలువిస్మరించి, ఎవరి మెప్పు కోసమో చక్రపాణిరెడ్డి నోరుఅదుపులో పెట్టుకోకుండా మాట్లాడితే, భవిష్యత్ లో అతను పెట్టే కేకలకు ఎవడూ దగ్గరకురాడు. డబ్బుమదం, అధికారం ఉందన్న అహంకారంతో ఎగిరపడ వద్దని చక్రపాటిరెడ్డిని హెచ్చరిస్తున్నా అన్నారు.

# రాష్ట్రీయం

చైతన్యరథం
https://www.telugudesam.org/



యువగళం పాదయాత్ర వందరోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజలు, యువగళం వలంటీర్లు, కమిటీలు, తెలుగుదేశం కుటుంబసభ్యులు, అభిమానులకు హృదయపూర్వక నమస్కారాలు. పాదయాత్ర ప్రజల యాత్ర అయింది. యువగళం జనగళమైంది.
– నారా లోకేశ్, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి

## గౌరు ఆధ్వర్యంలో టిడిపి పాదయాత్ర



టిడిపి యువనేత నారా లోకేష్ పాదయాత్ర వంద రోజులు పూర్తికావడంతో సంఘీభావంగా నంద్యాల జిల్లా టిడిపి అధ్యక్షుడు గౌరు వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం కడుమూరు గ్రామం నుండి మిడుతూరు వరకు పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా గౌరు వెంకట్ రెడ్డి మాట్లాడుతూ లోకేష్ పాదయాత్ర వలన ఈ ప్రాంతంలో టిడిపి కి ప్రజల పట్ల ఆదరణ పెరిగిందని. పలువురు ప్రజలు తమ సమస్యలు లోకేష్‌కు విన్నవించాలని తెలిపారు

## బ్రహ్మానంద రెడ్డి ఆధ్వర్యంలో పాదయాత్ర



నంద్యాల మాజీ ఎమ్మెల్యే భూమా ఆధ్వర్యంలో పట్టణంలో యువగళం పాదయాత్ర చేపట్టారు. నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా టిడిపి ఇన్చార్జ్ భూమా బ్రహ్మానంద రెడ్డి ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. టిడిపి పార్టీ ఆఫీస నుంచి గాంధీ చౌక్ వరకు పాదయాత్ర నిర్వహించి మహాత్మా గాంధీకి వారు నివాళులు అర్పించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ శత జయంతి వేడుకలు

టంగుటూరు మండల కేంద్రంలో సోమవారం ఎమ్మెల్యే డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, రాష్ట్ర నాయకులు దామచర్ల సత్య ఆధ్వర్యంలో యువగళం 100 రోజుల సంఘీభావ పాదయాత్ర ఎన్టీఆర్ శత జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర, కాళహస్తి టీడీపీ ఇంఛార్జి బొజ్జల సుదీర్ హాజరయ్యారు. సుమారు 5 వేలకు పైగా కార్యకర్తలతో మండల కార్యాలయం నుంచి సంఘీభావ పాదయాత్ర చేశారు.

## సంఘీభావ పాదయాత్రక శివాలయంలో పూజలు




పుత్తూరు మండలంలోని శ్రీ కామాక్షి సమేత శ్రీ సదాశివేశ్వర ఆలయం నందు సోమవారం పుత్తూరు టిడిపి పట్టణ అధికార ప్రతినిధి జీ. బాబు. నగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గాలి భాను ప్రకాష్ ఆదేశాల మేరకు నారా లోకేష్ నిర్వహిస్తున్న యువగళం పాదయాత్ర 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా సంఘీభావం తెలుపుతూ 101 కొబ్బరికాయలను ఆలయ ఆవరణములో కొట్టారు. రాబోయే 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధించాలని ఆయన కోరారు.

## రాక్షస పాలన అంతమొందిచడమే యువగళం లక్ష్యం



రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ బాబు పాదయాత్ర 100 రోజులకు మద్దతుగా మడకశిర పట్టణంలో నాయకనపల్లిలో టిడిపి నేతలు శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆవరణంలో 101 టెంకాయలు పగలగొట్టి ముక్కులు తీర్చుకున్నారు అనంతరం మళ్లీ నాయకనపల్లి నుండి పాదయాత్రగా పట్టణంలోని యాదవ కళ్యాణ మండపం వరకు రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు , మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలతో పాటు రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి , జడ్పిటిసిలు, కౌన్సిలర్లు మాజీ జెడ్పిటిసిలు , మాజీ సర్పంచ్లు కన్వీనర్లు , నాయకులు , కార్యకర్తలతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. నారా లోకేష్ బాబు యువగళం పాదయాత్రకు సంఘీభావంగా పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్సార్సీపీ రాక్షస పాలన సంహరించడానికి పాదయాత్ర చేపడుతున్నామన్నారు , రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు పెడుతున్న ' కష్టాలను చూసి ఈ రాక్షస పాలన పోవాలని ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని రాబోయే ఎన్నికలలో నారా చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి చేయడమే మా ధ్యేయమంటూ ఆయన తెలిపారు , నారా లోకేష్ బాబు పాదయాత్ర దిగ్విజయంగా కొనసాగాలని ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు . ఈ కార్యక్రమంలో కన్వీనర్లు , జెడ్పిటిసి , కౌన్సిలర్లు , సర్పంచులు , మాజీ సర్పంచులు , నాయకులు , మహిళలు. కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

## ప్రజాబలంతో సంఘీభావ పాదయాత్ర: ఉమన్న



టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర వంద రోజులు పూర్తి కావడంతో సోమవారం కళ్యాణదుర్గం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ మాదినేని ఉమామహేశ్వర నాయుడు ఆధ్వర్యంలో ప్రజాబలంతో అశేష ప్రజావాహినితో సంఘీభావ పాదయాత్ర నిర్వహించారు. శెట్టూరు మండలం యాటకల్లు శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సంఘీభావ పాదయాత్ర ప్రారంభించారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని సుఖ సంతోషాలతో జీవించాలంటే చంద్రబాబు నాయుడు సారథ్యంలో లోకేష్ బాబు ఆధ్వర్యంలోనే సాధ్యమవుతుందని ఆ దిశగా ప్రత్యేక పూజలు చేసే ప్రజా సమక్షంలో ప్రజా ఆశీస్సులతో సంఘీభావ పాదయాత్ర ప్రారంభించారు. నియోజకవర్గంలోని అశేష కార్యకర్తలు, నాయకులు సంఘీభావ పాదయాత్రలు పాల్గొని నూతన ఉత్తేజంతో ముందుకు సాగారు. ఈ పాదయాత్రకు టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నారా లోకేష్‌కు శుభాకాంక్షలు తెలిపిన టిడిపి ఇన్చార్జ



ప్రకాశం జిల్లా గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి మరియు నియోజకవర్గ పరిశీలకులు పొన్నెబోయిన చెంచలబాబు యాదవ్ టీడీపీ శ్రేణులతో కలిసి సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్ రెడ్డి మరియు చెంచలబాబు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 100 రోజులు పూర్తి చేసుకున్న సంధర్భంగా వారికీ హృదయ పూర్వక శు భాకాంక్షలు తెలియచేశారు. నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు రాష్టంలో అన్నీ వర్గాల ప్రజలు మద్దతుగా నీరాజనం పలుకుతున్నారని వారి పాదయాత్రను అడ్డుకోవాలని వైసీపీ ప్రభుత్వం అడ్డగోలుగా విడుదల చేసిన జీవో నెం. 1 ని హైకోర్టు కొట్టి వేయటం ఈ ప్రభుత్వానికి చెంపపెట్టు అన్నారు. నారా లోకేష్ యువగళం పాదయాత్ర 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా వారికి అభినందనలు తెలుపుతూ గిద్దలూరు మండలం కొంగలవీడు గ్రామంలోని అంకాలమ్మ దేవస్థానం నుండి గిద్దలూరు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వరకు సంఘీభావ పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలియచేశారు. ఈ సంఘీభావ పాదయాత్రలో గిద్దలూరు నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ శ్రేణులు. మరియు బీసీ. ఎస్సి. ఎస్టీ. మైనార్టీ అన్నీ వర్గాల ప్రజలు పాల్గొని సంఘీభావ పాదయాత్రను విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల నాయకులు, పట్టణ నాయకులు కార్యకర్తలు. అభిమానులు పాల్గొన్నారు.

## యువగళం పాదయాత్రకు సంఘీభావం తెలిపిన తెలుగు యువత



మదనపల్లె పట్టణంలో సోమవారం మాజీ శాసనసభ్యులు దొమ్మలపాటి రమేష్ అధ్యక్షతన జరిగిన నారా లోకేష్ యువగళం పాదయాత్ర 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా రాజంపేట పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి గంటా నరహరితో కలసి మద్దతు తెలుపుతూ మదనపల్లి నియోజకవర్గం అధ్యక్షులు నాదెండ్ల అరుణ్ తేజ పాదయాత్రలో పాల్గొని సంఘీభావం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి నియోజకవర్గ తెలుగుయువత నాయకులు బావజన్, ప్రణయ్ రాయల్. శివ కృష్ణ , రాఘు, సందీప్, నిఖిల్ పాల్గొన్నారు.

# సంపాదకీయం

పార్టీ పాటలు

## జగన్ పచ్చి మోసం

మాట తప్పను, మడ మతిప్పను అంటూ ఎన్నికల ప్రచార సమయంలో నోటికి వచ్చిన హామీలు ఇచ్చిన జగన్ తీరా అధికారంలోకి వచ్చాక ఆ మాటలే మర్చిపోయార నటంలో ఎటువంటి సందేహం లేదు. ముఖ్యంగా మద్య నిషేధం విషయంలో సీఎం పూర్తిగా మాట తప్పారు. అధికారంలో వచ్చాక మూడు దశల్లో మద్య నిషేధాన్ని అమలు చేస్తానని చెప్పిన జగన్ ఇప్పుడు ఎక్కడ చూసినా మంచం ఏరులై పారే టట్టు చేస్తున్నారు. మద్య నిషేధం విధిస్తానన్న తన మాటను తుంగలోకి తొక్కారు. ఆడపడుచుల శ్రేయస్సు కోసం మద్య నిషేధం విధిస్తానని పదేపదే జగన్ తన బినామీల చేత నాసిరకం మద్యం తయారు చేయింది అమ్ముతున్నార. మద్యం మార్కెట్లో ఎక్కడ చూసినా జే బ్రాండ్ సరుకే కనిపిస్తోంది. ఆ నాశరకం మందు తాగి అమాయకులు ఆరోగ్యాలు చెడగొట్టుకుంటున్నారు. జగన్ సీఎం అయ్యాక జాతీయ, అంతర్జాతీయ బ్రాండ్ల ను రద్దు చేశారు. తన బినామీల చేత నాసిరకం మందు తయారు చేయించి ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారు. ఈ రకంగా వేల కోట్ల రూపాయలు దండుకుంటు న్నారు. ప్రభుత్వం మద్యం దుకాణాలలో అమ్మే మద్యానికి లెక్క జమా ఉండదు. అమ్మకాలలో ఆదాయం ఎంత వస్తుందో తెలుస్తుందన్న భయంతో డిజిటల్ చెల్లింపులకు ఆస్కారం లేకుండా చేశారు. ఇలా దోచుకున్న సొమ్మంతా ఎటు పోతుందో అర్థం కాని పరిస్థితి ఏర్పడింది. జే బ్రాండ్ల మద్యంలో విషరసాయనాలు ఉన్నట్టు చెన్నైకి చెందిన ఎస్జీఎస్ ల్యాబ్ నిర్వహించిన పరీక్షల్లో తేలింది. అయినా జగన్ అవేమి పట్టించుకోకుండా తన ధన దాహానికి మహిళల తాలి బొట్లతో చె లగాటమాడుతున్నారు. మద్యం అమ్మకాల్లో డిజిటల్ చెల్లింపులకు అనుమతి ఇవ్వకపోవడంతో నగదు లావాదేవీలు జగమే మాయ అన్నట్టుగా తయారయింది. ఇలా విక్రయించిన మద్యం ద్వారా వచ్చిన 28 వేల కోట్ల రూపాయలు తాడేపల్లి ప్యాలెస్ మళ్ళించారని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. తన ఎన్నికల మేనిఫెస్టో ఖురాన్ లాంటిదని అబద్ధాలు కుప్పలు తెప్పలుగాగా జగన్ ఎన్నికల ప్రచార సమయంలో చెప్పారు. అటువంటి జగన్ నవరత్నాలలో మద్య నిషేధం లోగోని తీసేసి ప్రజలను పచ్చిగా మోసం చేస్తున్నారు. మద్య నిషేధం విధిస్తే ఇక తమ కాపురాలు చక్కబడతాయన్న ఆశతో వైసీపీకి ఓట్లు వేసి ఆడపడుచులు నిలువనా మోసపోయారు. మద్యపాన నిషేధం మాట మర్చిపోయి రాష్ట్రంలో 2,900 వందలు పైచిలుకు వైన్ షాపులకు అనుమతిలిచ్చి మద్యాన్ని ఏ రులాగా పారిస్తున్నారు. తన అనుచర గణంతో డిస్టర లీలు పెట్టిచ్చి పెద్ద ఎత్తున ఆర్థిక కుంభకోణాలకు పాల్పడుతున్నారు. ప్రభుత్వ డిస్టలీలు ఉండగా వాటిని పట్టించుకోకుండా జే బ్రాండ్ డిస్టలీలకు 21 వేల కోట్ల రూపాయలు చెల్లింపులు చేస్తూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. కరోనా మహమ్మారి సమయంలో మంచం షాపులు అని తెరిపించి ఉపాధ్యాయుల చేత అమ్మకాలు జరిపించిన ఘనత సీఎం జగన్ కి దక్కుతుంది. మద్య నిషేధం పేరుతో నిలువునా మోసం చేసిన జగన్ నేడు వాకింగ్ స్టోర్స్, వైన్ షాపులు, బార్లు పెట్టి ప్రజలను మద్యానికి బానిసలుగా మారుస్తున్నారు. ఈ పరిణామాలను గమనిస్తున్న ఆడపడుచులు మౌనంగా రోదిస్తున్నారు. వారంతా అవకాశం కోసం ఎదురుచూస్తున్నారు. సమయం వచ్చినప్పుడు తమ తడాఖా చూపించడానికి సమాయత్తమవుతున్నారు.

---

# సంక్షోభంలో విద్యా వ్యవస్థ

జాతి వికాసానికి, దేశ సర్వతోముఖాభివృద్ధికి కీలకం విద్య. నిజానికి విద్యా వ్యవస్థ పూర్తిగా ప్రభుత్వ అధీనంలో ఉండాలని, ఉచితంగా, నిర్బంధంగా నాణ్యమైన విద్యను పౌరులకు అందించాలనే రాజ్యాంగ విధానం ప్రస్తుతం అమలు జరగడం లేదు. మాతృ భాషకు ప్రాధాన్యతనిస్తూ, త్రిభాషా సూత్రం అమలు చేస్తూ, పిల్లలకు వివిధ భాషలను పునాది స్థాయి నుండే తప్పనిసరిగా నేర్పించాలని,నిర్బంధంగా ఎలాంటి భాషా రుద్ద కూడదని జాతీయ విద్యా విధానం 2020 సూచించింది. విద్యార్థులందరూ తమ పాఠశాలలో మూడు భాషలను నేర్చుకోవాలని పాలసీ సిఫార్సు చేస్తోంది. మూడు భాషల్లో కనీసం రెండైనా భారతీయ భాషలై ఉండాలి. మన రాష్ట్రంలో ఒకటవ తరగతి నుండి ఎనిమిదవ తరగతి వరకు ఆంగ్లంలో బోధనను తప్పనిసరి చేశారు. మాతృ భాషలో బోధన లేదని తేల్చేశారు. ఇది జాతీయ విద్యా విధానం స్ఫూర్తికి పూర్తి వ్యతిరేకం మరియు ప్రపంచ బ్యాంకు షరతులకు అనుకూలం. పాఠశాల విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దీనికి విరుద్ధంగా తరగతులను తరలించడం, పాఠశాలలను విలీనం చేయడం, ఏకైక ఆంగ్ల మాధ్యమాన్ని అమలు చేయడం, ఉపాధ్యాయుల రేషనలైజేషన్ విధానాల వలన దాదాపు 10 వేల పాఠశాలలు మూతబడ్డాయి. వచ్చే విద్యా సంవత్సరానికి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో 39,008, సెకండరీ స్థాయిలో 6,347 మొత్తం 45,355 మంది ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని కేంద్ర విద్యాశాఖ విడుదల చేసిన సర్వశిక్షా అభియాన్ ప్రాజెక్ట్ ఆమోదిత మండలి (పి ఎ బి) నివేదిక ఇచ్చింది. విద్యార్థుల ఉపాధ్యాయుల నిష్పత్తి (పిటిఆర్) ప్రతికూలంగా ఉన్న ప్రాథమిక పాఠశాలలు 47.56 శాతం, మాధ్యమిక పాఠశాలలు 17.93 శాతంగా ప్రభుత్వం పెర్కొంటూనే 717 ఉపాధ్యాయ పోస్టులు మాత్రమే ఖాళీగా ఉన్నాయని బొంకుతోంది. అందుబాటులో పాఠశాలలు లేనందువల్ల, ఉపాధ్యాయుల కొరత వల్ల ఈ ఏడాది 3 లక్షల 98 వేల మంది పిల్లలు ప్రభుత్వ బడుల నుండి ప్రైవేటు బడులకు వెళ్లిపోయారు. ఎయిడెడ్ నుండి ప్రభుత్వ బడుల్లో చేరిన 90 వేల మందిని మినహాయిస్తే ప్రభుత్వ బడుల్లో పిల్లల సంఖ్య మరింత తగ్గిపోతుంది. జగన్‌రెడ్డి ఎంతో ఘనంగా చెప్పుకునే అమ్మ ఒడి, విద్యా దీవెన, వసతి దీవెన పథకాల అస్తవ్యస్త అమలు కూడా విద్యార్థులకు నష్టం కలిగిస్తోంది. నిజానికి ఇవేమీ కొత్త పథకాలు కావు. అప్పటికే అమలు అవుతున్న ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్, ఫీజ్ రీయింబర్స్మెంట్, హాస్టల్స్ నిర్వహణ, కాస్మెటిక్ చార్జీల చెల్లింపు వంటి పథకాల పేర్లు మార్పు మాత్రమే. చంద్రబాబు అమలు చేసిన ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ ( చదువుతున్న అందరికి), బెస్ట్ అవైలబుల్ స్కూల్స్, విదేశీ విద్య, స్టడీ సర్కిల్ ద్వారా సివిల్స్ కోచింగ్ వంటి అనేక పథకాలను పూర్తిగా రద్దు చేసి, చదువు కుంటున్న ప్రతి విద్యార్థికి రూ. 15 వేలు ఇస్తానన్న ఎన్నికల వాగ్దానాన్ని గాలికి వదలి ఇంటికొకరికి, అదీ రూ.13 వేలకు మాత్రమే " అమ్మ ఒడి" పరిమితం చేశారు జగన్మోహన్ రెడ్డి. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకాన్ని రద్దు చేసి వేలాది మంది పేద, బడుగు, బలహీన వర్గాల పిల్లలకు కార్పొరేట్ విద్యను దూరం చేసింది ప్రస్తుత ప్రభుత్వం. అమ్మ ఒడి పేరుతో తల్లుల ఖాతాలో వేసిన సొమ్ము వారు స్వంత ఖర్చులకు వాడుకుని పాఠశాలలకు ఫీజులు చెల్లించక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ' నాడు - నేడు, పథకం ద్వారా విద్యా వ్యవస్థను సమూలంగా మార్చామని ప్రభుత్వం డప్పాలు కొట్టుకున్న తర్వాత కూడా పదవ తరగతి తెలుగు మాధ్యమం విద్యార్థులు 1,68,107 మందిలో కేవలం 84,047 మంది (50%) మాత్రమే ఉత్తీర్ణులు అయ్యారంటే ఏమనుకోవాలి. 2017-19 వరకు 10వ తరగతిలో సగటున 94.68 శాతం ఉత్తీర్ణత సాధిస్తే, ఇప్పుడు సుమారు 72.26 శాతానికి ఎందుకు పడిపోయింది? రాష్ట్రంలో 16 ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో సున్నా ఫలితం బాధ్యత ఎవరిది? విద్యా విధానంలో జగన్మోహన రెడ్డి అనుసరిస్తున్న విపరీత విధానాల దుష్ఫలితమే ఇటీవల కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసీ నివేదికలో ప్రాథమిక విద్యాభ్యాసంలో ఆంధ్రప్రదేశ్ 39.2 % స్కోరుతో చివరి (29 వ) స్థానంలో నిలవడం.కళాశాల విద్యలో చంద్రబాబు ప్రభుత్వం 16 లక్షల మంది విద్యార్థులకు ఫీజ్ రీఇంబర్స్మెంట్ నగదు నేరుగా ఆయా కళాశాలలకు జమచేయడం వలన ఫీజు చెల్లింపు విద్యార్థుల ప్రమేయం లేని ప్రభుత్వం మరియు కళాశాలల మధ్య వ్యవహారంగా ఉండేది. ఫీజ్ రీయింబర్స్మెంట్, పోను మిగిలిన ఫీజు ఏమైనా ఉంటే అది మాత్రమే విద్యార్థులు చెల్లించేవారు. అయితే జగన్మోహన రెడ్డి ప్రభుత్వం విడతల వారీగా 10 .85 లక్షల మందికి విద్యాదీవెన పేరుతో ఫీజ్ రీఇంబర్స్మెంట్ విద్యార్థుల తల్లుల ఖాతాలో జమ చేస్తే, వారు కళాశాలలకు చెల్లించాలి. డబ్బును తల్లుల బ్యాంక్ ఖాతాల్లో వేస్తున్నందున దానితో తమకు సంబంధం లేదని, వెంటనే ఫీజులు చెల్లించాలని కళాశాలల యాజమాన్యాలు ఒత్తిడి చేస్తున్నాయి. ఫీజుల చెల్లింపులో జాప్యం కారణంగా గత విద్యా సంవత్సరంలో విద్యార్థులు, వారి తల్లితండ్రులు ఎన్నో ఇబ్బందులు పడ్డారు. తల్లుల ఖాతాలో జమ చేయడం వలన దాదాపు 40 శాతం మంది కళాశాలలకు ఫీజులు చెల్లించ లేదని సెప్టెంబర్,4, 2021న హైకోర్టు కామెంట్ చేసి తల్లుల ఖాతాలో జమ చేసేందుకు వీలు కల్పించే జీఓ. నెం 28 నీ రద్దు చేసినా ప్రభుత్వ వైఖరిలో మార్పు లేదు. ఇటీవలే రాష్ట్రంలోని 24 వేల నాలుగు ట్రిపుల్ ఐటీ విద్యార్థులు కూడా బకాయిలు వెంటనే చెల్లించాలన్న ఒత్తిడిని యాజమాన్యం నుండి ఎదుర్కున్నారు. గతంలో విద్యాసంస్థలపై సమీక్ష చేసిన సందర్భంలో ఈవిద్యా సంస్థ యాజమాన్యం అయినా ఫీజుల కోసం విద్యార్థులను వేధిస్తే వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలని ఉచిత సలహా ఇచ్చిన ముఖ్యమంత్రి ఇప్పుడు ప్రభుత్వ నిర్వహణలోని ట్రిపుల్ ఐటీలే వేధిస్తుంటే ఎవరిపై కేసులు పెట్టాలో చెబితే బాగుంటుంది. బోధనా రుసుములు చెల్లుంచనందు వలన కళాశాలలు సర్టిఫికెట్లు నిలిపివేస్తున్నాయి. ఇందువలన ఉద్యోగాలు వచ్చిన వారు, ఉన్నత చదువులకు వెళుతున్న వారు తామే సొమ్ము చెల్లించి ధ్రువ పత్రాలు తీసుకోవాల్సిన పరిస్థితి దాపురించి పేదలకు తీవ్ర భారంగా మారుతోంది. మన రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం కనీస అవసరాలైన మౌళిక వసతుల కల్పన, ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టకుండా కాలం వెళ్లదీయడమే కాకుండా, బాధ్యతారాహిత్యంగా బోధనా విధానంలో తరచుగా మార్పులు తెస్తూ విద్యను ప్రయోగశాలగా మార్చారు. సంస్కరణల పేరుతో సంక్షోభాన్ని సృష్టిస్తున్నారు. తన ఓటు బ్యాంక్ రాజకీయ ప్రయోజనాల కోసం విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటూ, తన తప్పులకు వారి జీవితాలను బలి చేస్తున్నారు జగన్మోహన్‌రెడ్డి.



లింగమనేని శివరామప్రసాద్

ప్రజావాణి

చైతన్యరథం

https://www.telugudesam.org/



యువగళం 100రోజులు పూర్తిచేసిన లోకేశ్‌కు అభినందనలు. ఒక్కఅడుగుతో మొదలై.. ప్రభుత్వ అడ్డంకులు అధిగమిస్తూ.. రాష్ట్ర భవిష్యత్తుకోసం ప్రజా నీరాజనాలతో సాగుతున్న ఈ పాదయాత్రతో.. జగన్ రెడ్డి అరాచక పాలనకు చరమగీతం తప్పదు. - దేవినేని ఉమా, మాజీ మంత్రి





# రాష్ట్రవ్యాప్తంగా యువగళం సంఘీభావ పాదయాత్రలు

లోకేష్ పాదయాత్ర వంద రోజులు సందర్భంగా, సోమవారం చీపురుపల్లిలో కిమిడి మృణాళిని గారి ఆధ్వర్యంలో సంఘీభావం పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్రలో ఆర్ ఈ సి ఎస్ మాజీ చైర్మన్ దన్నాన రామచంద్రుడు, రౌతు కామ నాయుడు, వెన్నసన్యాసి నాయుడు, తాడి సన్యాసినాయుడు, సారిపాక సురేష్, పైల బలరాం, నాలుగు మండలాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**గజపతినగరంలో...**

గజపతినగరంలో తెలుగుదేశం పార్టీ నిర్వహించిన సంఘీభావ పాదయాత్ర విజయవంతంగా జరిగింది. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా గజపతినగరం మాజీ శాసనసభ్యులు డాక్టర్ కొండపల్లి అప్పలనాయుడు ఆధ్వర్యంలో సంఘీభావ పాదయాత్ర చేపట్టారు. గజపతినగరంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుంచి బొండపల్లి గ్రామం వరకు సుమారు 5 కిలోమీటర్ల మేర పాదయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు పి. వి. వి. గోపాలరాజు, మాజీ జెడ్పిటీసి బండారు బాలాజీ, గజపతినగరం, బొండపల్లి, గంట్యాడ, దత్తరాజేరు మండల పార్టీ అధ్యక్షులు అట్టాడ లక్ష్మనాయుడు, కోరాడ కృష్ణ, కొండపల్లి భాస్కరరావు, పెద్దింటి మోహన్, టిడిపి నాయకులు వి. వి. ప్రదీప్ కుమార్, వేమలి చైతన్యబాబు, గుంట్రోతు గోవింద, వైకుంఠం మైథిలి ప్రియాంక పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

**నరసరావుపేటలో**

పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణంలో యువగళం-ప్రజాగళం పాదయాత్రకు సంఘీభావంగా సోమవారం రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి షేక్ మొహమ్మద్ రఫీ కేక్ కటింగ్ చేశారు. ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అవినీతి పాలనతో నరసరావుపేటలో అభివృద్ధి కుంటుపడిందని నీతి నిజాయితీగా పాలన చేసే అరవింద బాబును గెలిపించుకొని అభివృద్ధిని పరుగులు పెట్టిస్తామని తెలుగు యువత నాయకులు తెలిపారు. ప్రజా ధనాన్ని దోచుకొని బినామీల పేరుతో దాచుకునే గోపిరెడ్డి వద్దు నిజాయితీగా సంపాదించిన ప్రతి రూపాయిని ప్రజల కోసం ఖర్చు చేసే అరవింద బాబు ముద్దు అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రసూల్, బుడే, హాజీ కరిముల్లా, మీరావలి, సైదా వలి, తదితరులు పాల్గొన్నారు.

## చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన జీవి

"నారా లోకేష్" చేపట్టిన యువగళం పాదయాత్ర 100 రోజులు పూర్తిచేసుకున్న సందర్భంగా వినుకొండ నుంచి శావల్యాపురం వరకు మాజీ ఎమ్మెల్యే, పల్నాడు జిల్లా టీడిపి అధ్యక్షులు జివి ఆంజనేయులు సారధ్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు , కార్యకర్తలు సంఘీభావ పాదయాత్ర సోమవారం నిర్వహించారు. యువగళం పాదయాత్ర 400 రోజులు ఇలాగే దిగ్విజయంగా కొనసాగాలని ఆకాంక్షిస్తూ జివి ఆంజనేయులు విఠంరాజుపల్లి గ్రామంలోని చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.





**కొవ్వూరులో**

కొవ్వూరు నియోజకవర్గ టీడీపీ పార్టీ ద్విసభ్య కమిటీ సభ్యుల జొన్నలగడ్డ చౌదరి, కంఠమణి రామకృష్ణ ఆధ్వర్యంలో నారా లోకేష్ బాబు చేపట్టిన" యువగళం మహాపాదయాత్ర" 100వ రోజు సందర్భంగా సోమవారం కొవ్వూరు నియోజకవర్గంలో సమావేశం నిర్వహించారు. దొమ్మేరు గ్రామం నుండి కొవ్వూరు పట్టణంలోని విజయ విహార సెంటర్ మీదుగా పార్టీ ఆఫీసు వరకు వేలాదిమందిగా టీడీపీ అభిమానులు కార్యకర్తలను " సైకో పోవాలి సైకిల్ రావాలి"అని నినాదాలతో తీన్మార్ డప్పులతో మహా పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్రలో జనాలు



లోకేష్ బాబు యువగళం పాదయాత్ర చేపట్టి ఆంధ్రప్రదేశ్ లో వైసిపి ప్రభుత్వం చేస్తున్నటువంటి అరాచకాలను జనాలకు చూపిస్తూ వారు చేసిన కబ్జాలను సెల్ఫీలా ద్వారా చూపిస్తూ చేస్తున్నటువంటి ఈ యొక్క యువగళం ద్వారా ఎంతో మార్పు రావడం జరిగింది. యువగళం పేరుతో లోకేష్ బాబు చేస్తున్నటువంటి ఈ కార్యక్రమానికి మద్దతుగా రాష్ట్ర టీడీపీ పార్టీ ఈరోజు ఇచ్చిన పిలుపుమేరకు అన్ని నియోజవర్గంలో సంఘీభావ పాదయాత్రలో భాగంగా కొవ్వూరు నియోజవర్గంలో ఘనంగా నిర్వహించారు. ఈ యువగళం మహాపాదయాత్రలో కొవ్వూరు నియోజవర్గంలోని అభిమానులు కార్యకర్తలు ద్విసభ్య కమిటీ సభ్యులు, మండల పార్టీ ప్రెసిడెంట్స్, దాయన రామకృష్ణ, వట్టికూటి వెంకటేశ్వరరావు, నామన పరమేశ్వరరావు, నాదెళ్ల శ్రీరామ్ చౌదరి, కొవ్వూరు నియోజకవర్గ పరిశీలకులు గొర్రెల శ్రీధర్, కొవ్వూరు నియోజకవర్గ, క్లస్టర్ ఇంచార్జెస్, యూనిట్ ఇంచార్జెస్, ఐటీడీపీ ఇంచార్జ్, బూత్ ఇంచార్జెస్, కొవ్వూరు నియోజకవర్గ టీడీపీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

**శ్యాంబాబు ఆధ్వర్యంలో...**

పత్తికొండ నియోజకవర్గం రెవిన్యూ డివిజనల్ కేంద్రమైన పత్తికొండ నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ శ్యాం బాబు నారా లోకేష్ పాదయాత్ర వంద రోజులు చేరుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని సంఘీభావ పాదయాత్రను ప్రారంభించారు. ఎం అగ్రహారం గ్రామం నుండి పాదయాత్ర ప్రారంభమై రాజుల మండగిరి గ్రామం మీదుగా చిన్నహుల్తి పెద్దహుల్తి గ్రామాల వరకు సాగుతున్నట్లు తెలుగుదేశం పార్టీ వర్గాలు తెలిపాయి. టిడిపి నాయకుల సంఘీభావ యాత్రకు ప్రజలు తండోప తండాలుగా వచ్చి స్వాగతం పలుకుతున్నట్లు కే. ఈ. శ్యాంబాబు తెలియజేశారు. భవిష్యత్తులో అధికారం చేపట్టేది తెలుగుదేశం పార్టీ అని శ్యాంబాబు గ్రామీణులకు తెలియజేశారు. కార్యక్రమంలో పత్తికొండ మండల, నియోజకవర్గ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## సుధాకర్ యాదవ్‌ను ఎమ్మెల్యేగా గెలిపించాలి: లింగారెడ్డి

లోకేష్ యువగళం పాదయాత్ర 100 రోజులు అయిన సందర్భంగా సోమవారం మైదుకూరు నుండి అల్లాడుపల్లి వీరభద్రస్వామి దేవాలయం వరకు మైదుకూరు నియోజకవర్గ ఇంచార్జి సుధాకర్ యాదవ్ పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్రకు సంఘీభావంగా యాత్రలో సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, లింగారెడ్డిలు పాల్గొన్నారు. వీరభద్రస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ. యువగళం పాదయాత్ర లోకేష్ బాబు ప్రజల కోసం ఎండ, వర్షం లెక్క చేయకుండా చేస్తున్నారని, పాదయాత్రలో ఉత్సాహంతో పాల్గొన్న తీరు చూస్తుంటే ఆనందంగా ఉందని అన్నారు. పార్లమెంట్ అధ్యక్షుడు లింగారెడ్డి మాట్లాడుతూ. సుధాకర్ యాదవ్ పాదయాత్రలో అనూహ్యంగా వేలాది మంది పాల్గొన్నారని, అందరికి అభినందనలు తెలియజేశారు. అయిదు రూపాయలకు అన్నా క్యాంటీన్‌లో అన్నం పెడుతుంటే ఓర్వలేని దుర్మార్గపు ముఖ్యమంత్రి అని అన్నారు. మునిసిపల్ ఎన్నికల్లో మైదుకూరు తాడిపత్రి మాత్రమే గెలిచారు అది సుధాకర్



యాదవ్ సాధించిన ఘనత అని అన్నారు. సుధాకర్ యాదవ్‌ను ఎమ్మెల్యేగా గెలిపించేందుకు ప్రతి ఒక్క నాయకుడు కార్యకర్త కృషి చేయాలని కోరారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

"స్వాతంత్ర్యానంతరం ప్రభుత్వ విధానాల రూపకల్పనలో నిరంతరం మార్పు కనిపిస్తూ వస్తోంది. తొలుత మనుగడ సాగించడంపై దృష్టి సారించిన ప్రభుత్వాలు ఆ తర్వాత సుస్థిరత, స్వావలంబన, వృద్ధి ఫలాలు అందరికీ సమానంగా పంచడానికి ప్రాధాన్యం ఇచ్చాయి. - దన్కర్, ఉపరాష్ట్రపతి




## రెండు ట్రక్కులు ఢీ : ఆరుగురు మృతి

ఛత్తీస్‌గఢ్‌లోని బలోదాబజార్ జిల్లాలో మినీ గూడ్స్ ట్రక్కు మరో పెద్ద ట్రక్కును ఢీకొనడంతో ఐదుగురు మహిళలు, ఒక చిన్నారి మరణించగా, మరో 21 మంది గాయపడినట్లు పోలీసులు సోమవారం తెలిపారు. మృతుల కుటుంబాలకు 4 లక్షల రూపాయల చొప్పున ముఖ్యమంత్రి భూపేష్ బఘెల్ ప్రకటించారు. రాష్ట్ర రాజధాని రాయ్‌పూర్‌కు 70 కిలోమీటర్ల దూరంలో ఉన్న పలారి పోలీస్ స్టేషన్ పరిధిలోని గౌడ పులియా సమీపంలో ఆదివారం అర్ధరాత్రి ఈ ప్రమాదం జరిగింది. బాధితులు లాతువా గ్రామానికి చెందినవారు. పర్సాడ గ్రామంలో కుటుంబ కార్యక్రమంలో పాల్గొని తిరిగి వస్తున్నారని సీనియర్ పోలీసు అధికారి తెలిపారు. వీరి పికప్ ట్రక్కు ఎదురుగా వస్తున్న మరో లారీని ఢీకొట్టింది. ఐదుగురు మహిళలు, ఆరేళ్ల బాలుడు అక్కడికక్కడే మృతి చెందగా మరో 21 మంది గాయపడ్డారని, వారిలో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉందని పోలీసు అధికారి తెలిపారు.

## ఇండియా ఎహెడ్ న్యూస్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ అరెస్టు

ఢిల్లీ ఎక్సైజ్ కుంభకోణంపై దర్యాప్తుకు సంబంధించి ఇండియా ఎహెడ్ న్యూస్ కమర్షియల్ హెడ్, ప్రొడక్షన్ కంట్రోలర్‌ను సీబీఐ అరెస్టు చేసినట్లు అధికారులు సోమవారం తెలిపారు. గోవా ఎన్నికల సందర్భంగా ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ప్రచారాన్ని నిర్వహిస్తున్న కంపెనీకి హవాలా మార్గాల ద్వారా రూ. 17 కోట్లు బదిలీ చేశారన్న ఆరోపణలపై న్యూస్ ఛానెల్ కమర్షియల్ హెడ్, ప్రొడక్షన్ కంట్రోలర్ అరవింద్ కుమార్ సింగ్‌ను అరెస్టు చేసినట్లు వారు తెలిపారు. విచారణలో వాట్సాప్ చాట్‌లు, హవాలా ఆపరేటర్ల రికార్డులు కనుగొంది.

## 2047కి భారత్ అభివృద్ధి చెందిన దేశమవుతుంది: రాజ్‌నాథ్ సింగ్



2047 నాటికి బలమైన, స్వావలంబన, అభివృద్ధి చెందిన దేశంగా భారత్ రూపాంతరం చెందుతుందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఆకాంక్షించారు. అధునాతన సాంకేతిక కార్యకలాపాలను వేగవంతం చేయాలని పరిశోధనా సంస్థలను కోరారు. అత్యాధునిక సాంకేతికతలు, రక్షణ పరిశోధనల మధ్య సంబంధాన్ని నొక్కిచెప్పిన సింగ్, ఒంటరిగా లేకుండా స్వీయ-విశ్వాసం ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు. రక్షణలో స్వదేశీకరణ, ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి తీసుకున్న చర్యలను వివరించారు.

## పర్యాటకులకు ఉత్తర కశ్మీర్‌లో దాచిన రత్నం

ఉత్తర కశ్మీర్‌లోని బందిపోరా జిల్లాలోని ఒక సుందరమైన గ్రామమైన జురిమాంజ్, అద్భుతమైన వులార్ సరస్సు వద్ద ఉంది. తప్పనిసరిగా సందర్శించవలసిన గమ్యస్థానంగా పర్యాటకులలో త్వరగా ఆదరణ పొందుతోంది. వులార్ సరస్సు వద్ద పర్యాటకాన్ని పెంచేందుకు, జురిమాంజ్ కుగ్రామానికి చెందిన ఇద్దరు సోదరులు మొట్టమొదటి షికారాను సృష్టించారు. అందమైన లోయకు ఎక్కువ మంది సందర్శకులను ఆకర్షించడానికి సరస్సులో దీనిని ప్రారంభించారు.



# గెలిచే వరకు ఐకమత్యం, తరువాత ...

### సంప్రదాయాన్ని వీడని కాంగ్రెస్!



కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో చాటిన ఐకమత్యానికి షరా మామూలే! గెలిచే వరకు ఎలాంటి భేషజాలు పాటించని సీనియర్లు, జూనియర్లు ఎంతో ఐకమత్యాన్ని చాటుతారు. ఆ తరువాత ఎవరి గ్రూపులు వారివే! ఇదే కాంగ్రెస్ సంస్కృతి. ఎన్ని అనుభవాలు ఎదురైనా పాఠాలు నేర్చుకునేందుకు కాంగ్రెస్ నాయకులు ససేమిరా అంటారు. సరిగ్గా అదే సీన్ ప్రస్తుతం కర్ణాటక కాంగ్రెస్లోనూ కనిపిస్తోంది. ఇలా తగవులు పడే మధ్యప్రదేశ్ను చేజేతులా బీజేపీకి అప్పగించినా పాఠం నేర్చుకోవడం లేదు. సుదీర్ఘ కాలం తర్వాత కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన మెజారిటీ వచ్చిందనే సంతోషంతో రాష్ట్రమంతటా కార్యకర్తలు సంబరాలు చేసుకుంటున్నారు. ఒకపక్క మాజీ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, మరోపక్క డీకే శివకుమార్ ! ఇద్దరు నేతలు ముఖ్యమంత్రి పదవిని ఆశిస్తున్నారు. ఎటూ తేల్చుకోలేని నేపథ్యంలో నాయకుణ్ణి నియమించే బాధ్యతను అధిష్టానానికే వదిలేయాలని పరిశీలకులు నిర్ణయించారు. దాంతో సీన్ ఢిల్లీకి మారింది. తొలి సీఎల్పీ సమావేశం బెంగళూరు వసంతనగర్లోని విలాసవంతమైన హోటల్లో ఏర్పాటు చేశారు. రెండు గంటలు ఆలస్యంగా సమావేశం ప్రారంభమైంది. ఢిల్లీ నుంచి వచ్చిన ఏఐసీసీ పరిశీలకులు సుశీల్ కుమార్ శిండే, దీపక్ బబారియా, జితేంద్రసింగ్ ఎమ్మెల్యేల నుంచి అభిప్రాయాలు తెలుసుకున్నారు. అంతకుముందు సిద్ధు, డీకేలతో ప్రత్యేకంగా పరిశీలకులు రహస్య సమావేశం నిర్వహించారు. సుమారు అరగంటకుపైగా సాగిన చర్చలు కొలిక్కి రాలేదని తెలిసింది. కర్ణాటకకే చెందిన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఖర్గే ఆదివారం మధ్యాహ్నం ఢిల్లీ వెళ్లారు. సోనియా, రాహుల్తో ఆయన సీఎం అభ్యర్థి ఎంపికపై చర్చిస్తారు. ఇదే విషయాన్ని ఖర్గే ఆదివారం రాత్రి ఢిల్లీలో ప్రకటించారు. కాగా, అధిష్ఠానానికి అప్పగిస్తూ సీఎల్పీ ఏకగ్రీవ తీర్మానం చేసింది. ఇదిలావుండగా, ఆదివారం తెల్లారేసరికే కాబోయే ముఖ్యమంత్రి అంటూ వేర్వేరుగా వారిద్దరి ఫొటోలతో బెంగళూరులో పోస్టర్లు వెలిశాయి. సిద్ధరామయ్య రెండోసారి ముఖ్యమంత్రి అవుతున్నారంటూ ఆయన అభిమానులు పోస్టర్లు ఏర్పాటు చేయగా, రాష్ట్రంలో కాంగ్రెస్ విజయసారథి డీకే శివకుమార్ ముఖ్యమంత్రి అంటూ ఆయన అభిమానులు పోస్టర్లు వేశారు. ఈ పోస్టర్ వార్ చర్చనీయాంశంగా మారింది.

## యాసిడ్ దాడితో అంధత్వం.. పదిలో 95% మార్కులతో విద్యార్థిని సత్తా

లక్ష్యాన్ని చేరుకోవాలనే తపన ఉండాలే కానీ అందుకు అంగవైకల్యం అడ్డు కాదని నిరూపించింది చండీగఢ్‌కు చెందిన 15 ఏళ్ల విద్యార్థిని కాఫీ. యాసిడ్ దాడికి గురై చూపు కోల్పోయినా.. చదువుపై మక్కువతో సీబీఎస్ఈ 10వ తరగతి పరీక్షల్లో 95.2 శాతం మార్కులు సాధించి స్కూల్ టాపర్‌గా నిలిచింది. "నా కుమార్తెకు 3 ఏళ్లు ఉన్నప్పుడు పక్కింటి వ్యక్తి తనపై యాసిడ్ దాడి చేయడంతో చూపు కోల్పోయింది. ఆరేళ్లపాటు ఎన్నో ఆస్పత్రులకు తీసుకెళ్లి చూపించినా ఫలితం దక్కలేదు. తాను ఐఏఎస్ కావాలనుకుంటోంది. పిల్లలు తమ లక్ష్యాన్ని చేరుకునేందుకు తల్లిదండ్రులు పూర్తి సహకారం అందించాలి" అని సచివాలయంలో ప్యూన్‌గా పనిచేస్తున్న కాఫీ తండ్రి పవన్ పేర్కొన్నారు.

## నేడు 71వేల ఉద్యోగ నియామకాలు అందజేయనున్న మోదీ



ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మంగళవారం దాదాపు 71,000 మందికి వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగ నియామక పత్రాలు అందజేయనున్నారు. అనంతరం వారిని ఉద్దేశించి వర్చువల్ విధానంలో మాట్లాడతారు. ఈ రోజ్ గార్ మేళాను దేశంలో 45 చోట్ల నిర్వహిస్తారు. కేంద్ర, రాష్ట్ర, కేంద్ర పాలిత ప్రాంతాల ప్రభుత్వాలు ఈ మేళాలో పాల్గొంటాయి. దేశవ్యాప్తంగా వివిధ ప్రభుత్వ శాఖల్లోని ఉద్యోగాల్లో నియామకాల కోసం ఈ రోజ్గర్ మేళా నిర్వహిస్తారు. ఎంపికైనవారిని గ్రామీణ తపాలా సేవకులు, తపాలా శాఖ ఇన్స్పెక్టర్, కమర్షియల్ కమ్ టికెట్ క్లర్క్ జూనియర్ క్లర్క్ కమ్ టైపిస్ట్, జూనియర్ అకౌంట్స్ క్లర్క్ ట్రాక్ మెయింటెయినర్, అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్, లోయర్ డివిజన్ క్లర్క్ సబ్ డివిజనల్ ఆఫీసర్, ట్యాక్స్ అసిస్టెంట్స్ వంటి ఉద్యోగాల్లో నియమిస్తారు.

## మోచా ధాటికి.. బంగ్లాదేశ్, మయన్మార్ తీరాల్లో వణుకు



బంగాళాఖాతంలో ఏర్పడిన 'మోచా' తుపాను బంగ్లాదేశ్, మయన్మార్ తీరాలను వణికిస్తోంది. ఆదివారం తీరం వెంబడి పలుచోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి. గంటకు గరిష్ఠంగా దాదాపు 200 కిలోమీటర్ల వేగంతో వీస్తున్న ఈదురు గాలులతో తీరప్రాంతాలు అల్లకల్లోలంగా మారాయి. సమీప విమానాశ్రయాలను బంగ్లాదేశ్ మూసివేసింది. పెద్దసంఖ్యలో చెట్లు కూలిపోగా, పలు ఇళ్ల పైకప్పులు ఎగిరిపోయాయి. పలువురు గాయపడ్డారు. బంగ్లాదేశ్‌లో 1,500 తాత్కాలిక ఆశ్రయాలను ఏర్పాటుచేయగా.. శనివారం నుంచి ఇప్పటిదాకా 5 లక్షల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఇక్కడ రోహింగ్యాలు నివసిస్తున్న ప్రపంచంలోనే అతిపెద్ద శరణార్థుల శిబిరానికి తుపాను ముప్పు పొంచి ఉందని అధికారులు ముందే హెచ్చరించారు. కాక్స్ బజార్ (బంగ్లాదేశ్), క్యాక్‌ఫ్యూ (మయన్మార్)ల మధ్య తుపాను తీరాన్ని దాటింది. ఇటు పశ్చిమ బెంగాల్‌లోనూ సముద్రం అల్లకల్లోలంగా మారడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. తూర్పు మేదినీపుర్, దక్షిణ 24 పరగణాల జిల్లాల్లో ఎన్డీఆర్ఎఫ్ బృందాలను, రాష్ట్ర విపత్తు నిర్వహణ సిబ్బందిని సిద్ధం చేశారు.

రష్యా ఆక్రమించిన భూభాగాలను సాధించుకోవడమే లక్ష్యంగా మేము ఎదురుదాడి ప్రణాళికను రచిస్తున్నాం. మేము రష్యా ప్రాంతాలపై కన్నేయలేదు. రష్యా భూభాగాలపై దాడి చేయం. మాకు చెందిన ప్రాంతాలనే విముక్తి చేసుకుంటాం. - జెలెన్స్కీ ఉక్రెయిన్ అధ్యక్షుడు



# వాగ్నేర్ చీఫ్ డబుల్ క్రాస్!

## రష్యా మిలిటరీ రహస్యాల వెల్లడికి ఆఫర్

## రష్యా దళాలు పరారీపై ఎగతాళి



రష్యా కిరాయి సైన్యం వాగ్నేర్ చీఫ్ యెవ్జెని ప్రిగోజిన్ ఉక్రెయిన్‌కు రష్యన్ ట్రూప్ లొకేషన్స్ ఇవ్వడానికి ఆఫర్ చేశాడని ఈ మధ్యకాలంలో ఒక వదంతి షికార్లు చేస్తోంది. ఇటీవల ఒక వీడియో ప్రకటనలో వాగ్నర్ గ్రూప్ హెడ్ యెవ్జెని ప్రిగోజిన్ రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ నివేదికను ఎగతాళి చేస్తూ వారు సమర్థవంతంగా పారిపోయారని ఎగతాళి చేశాడు. జనవరి చివరలో శిథిల నగరం బఖ్ముట్ కోసం జరిగిన పోరాటంలో అతని కిరాయి బలగాలు వేల సంఖ్యలో మరణించడంతో, వాగ్నేర్ గ్రూప్ యజమాని యెవ్జెనీ ప్రిగోజిన్ ఉక్రెయిన్‌కు ఈ అసాధారణమైన ఆఫర్ ఇచ్చాడు. ఉక్రెయిన్ కమాండర్లు బఖ్ముట్ చుట్టుపక్కల ప్రాంతం నుంచి తమ సైనికులను ఉపసంహరించుకుంటే, అతను రష్యా దళాల స్థానాలకు సంబంధించి పూర్తి సమాచారాన్ని క్రైవ్‌కు అందిస్తానని ప్రకటించాడు. వాషింగ్టన్ పోస్టులో వచ్చిన సమాచారం ప్రకారం, తానందించే సమాచారంతో బఖ్ముట్‌లో గల రష్యన్ బలగాల పథకాలను తిప్పికొట్టవచ్చునని చెప్పాడు. గ్రూప్ చాట్ ప్లాట్‌ఫామ్ డిస్కార్డ్‌లో లీకైన గతంలో నివేదించని యుఎస్ ఇంటెలిజెన్స్ పత్రాల ప్రకారం, యుక్రెయిన్ మిలిటరీ ఇంటెలిజెన్స్ డైరెక్టరేట్‌లోని తన పరిచయాలకు ప్రిగోజిన్ ఈ ప్రతిపాదనను తెలియజేశాడు. ప్రిగోజిన్ రష్యన్ మిలిటరీ కమాండర్లతో బహిరంగంగా వైరం పెట్టుకున్నాడు. మాస్కో యుద్ధ ప్రయత్నాలకు కీలకమైన మద్దతునిచ్చిన తన దళాలను సన్నద్ధం చేయడంలో, తిరిగి సరఫరా చేయడంలో విఫలమయ్యారని ఆయన ఆగ్రహంతో ఆవేశంగా పేర్కొన్నాడు. కానీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మిత్రుడు అతను. రష్యా సైనికుల కోసం వాగ్నర్ యోధుల జీవితాలను పణంగా పెట్టడం వల్ల అతడిని దేశద్రోహిగా పరిగణించవచ్చు. లీకైన డాక్యుమెంట్‌లో ప్రిగోజిన్ ఏ రష్యన్ ట్రూప్ పొజిషన్లను బహిర్గతం చేయాలనుకుంటున్నారో స్పష్టం చేయలేదు. సీనియర్ మిలిటరీ ఇంటెలిజెన్స్ నాయకుల కోసం ఉద్దేశించిన సున్నితమైన సమాచారాన్ని బహిర్గతం చేస్తూ డజన్ల కొద్దీ అత్యంత రహస్య పత్రాలు ఆన్‌లైన్‌లో లీకయ్యాయి. ప్రత్యేక పరిశోధనలో పోస్ట్ చాలా అదనపు రహస్య పత్రాలను కూడా సమీక్షించింది. వీటిలో చాలా వరకు పబ్లిక్‌గా లేవు..

పత్రాలను ఎవరు లీక్ చేశారు? మసాచుసెట్స్ ఎయిర్ నేషనల్ గార్డ్‌కు చెందిన యువ సభ్యుడు జాక్ టీక్సీరా, వర్గీకృత సైనిక గూఢచారానికి సంబంధించిన వందలాది పేజీల లీక్‌ల విచారణలో అభియోగాలు మోపారు. సమాచారాన్ని లీక్ చేసిన వ్యక్తి డిస్కార్డ్ చాట్ ప్లాట్‌ఫారమ్‌లో ఆన్‌లైన్ స్నేహితుల చిన్న సర్కిల్‌తో పత్రాలను పంచుకున్నట్లు పోస్ట్ నివేదించింది.

## 'ఇస్లామిక్' ఉగ్రదాడిలో 33 మంది మృతి



బుర్కినా ఫాసోకు పశ్చిమాన ఉన్న గ్రామంపై అనుమానిత ఇస్లామిక్ తీవ్రవాదులు జరిపిన దాడిలో 33 మంది పౌరులు మరణించారని ప్రావిన్షియల్ గవర్నర్ కార్యాలయం తెలిపింది. మౌహౌన్ ప్రావిన్స్‌లోని యూలౌ గ్రామంలో జరిగిన దాడిలో మరణాల సంఖ్యను ఒక పత్రికా ప్రకటనలో ప్రకటించారు. ప్రావిన్షియల్ గవర్నర్ బాబో పియరీ బస్సింగా ఈ దాడిని పిరికితనంతో కూడిన అనాగరికమని అభివర్ణించారు. నివాసితులు మౌహౌన్ నది పక్కన వారి పొలాల్లో పనిలో ఉన్నారు. ఉగ్రవాదులను ఎదుర్కొనేందుకు భద్రతా చర్యలు కొనసాగుతున్నట్లు గవర్నర్ తెలిపారు. బస్సింగ జనాభా తమ అప్రమత్తతను పెంచాలని, భద్రతా దళాలకు సహకరించాలని కోరారు.

## ఇద్దరు సైనిక కమాండర్లు హతం:రష్యా



తూర్పు ఉక్రెయిన్‌లోని బఖ్ముట్ ఫ్రంట్‌లైన్ హాట్‌స్పాట్ సమీపంలో జరిగిన యుద్ధంలో రష్యాకు చెందిన ఇద్దరు సైనిక కమాండర్లు మరణించారు. ఈ విషయాన్ని ఆదివారం రష్యా ప్రకటించింది. యుద్ధభూమిలో నష్టాల గురించి అరుదైన ప్రకటనలో రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ 4వ మోటరైజ్డ్ రైఫిల్ బ్రిగేడ్ కమాండర్ వ్యాచెస్లావ్ మకరోవ్, సైనిక-రాజకీయ పని కోసం ఆర్మీ కార్ప్స్ డిప్యూటీ కమాండర్ యెవ్జెనీ బ్రోవ్కో మరణించినట్లు తెలిపింది.

## దేశద్రోహంపై పదేళ్ల జైలుకు కుట్ర: ఇమ్రాన్



దేశద్రోహ నేరారోపణల కింద తనను రాబోయే 10 సంవత్సరాల పాటు జైల్లో ఉంచాలని శక్తిమంతమైన సైనిక స్థాపన యోచిస్తోందని పాకిస్తాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ సోమవారం ఆరోపించారు. 'పంచకుల వర్గాలకు' వ్యతిరేకంగా పోరాడతానని ప్రతిజ్ఞ చేశారు. లాహోర్ కార్ప్స్ కమాండర్ ఇంటిని తగలబెట్టినందుకు, గత వారం అవినీతి కేసులో అరెస్టయిన తర్వాత చెలరేగిన ఇతర హింసాత్మక సంఘటనలకు తనపై నమోదైన కేసులకు సంబంధించి ఖాన్ లాహోర్ హైకోర్టుకు హాజరయ్యే అవకాశం ఉంది. దేశంలో ప్రజలకు స్వేచ్ఛ కావాలంటే రాదని, వారు వీధుల్లోకి వచ్చి స్వేచ్ఛ కోసం పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఎవరికి వారు వారివారి ప్రాంతాల్లో వీధుల్లోకి వచ్చి నిరసనలు తెలపాలని ఆయన సూచించారు. పోరాడకపోతే ఏదీ రాదని ఆయన వ్యాఖ్యానించారు.

## ఎవరెస్ట్‌ను 26 సార్లు అధిరోహించిన షెర్పా గైడ్

26వ సారి షెర్పా గైడ్ మౌంట్ ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించారు, ప్రపంచంలోని అత్యంత ఎత్తైన శిఖరాన్ని అధిరోహించిన నేపాల్ గైడ్ రికార్డును సమం చేశారు. యాత్ర నిర్వాహకుడు ఇమాజిన్ నేపాల్ ట్రెక్స్ ప్రకారం, పసాంగ్ దావా షెర్పా (46) ఆదివారం ఉదయం హంగేరియన్ అధిరోహకుడితో కలిసి శిఖరాన్ని (8,849-మీ శిఖరం) చేరుకున్నాడు. 1998లో తన మొదటి విజయవంతమైన అధిరోహణ చేసిన దావా, కమీ రీటా షెర్పాతో కలిసి రికార్డు స్థాయిలో శిఖరాగ్రాన్ని చేరుకున్నాడు.

## జపాన్‌లో 5.9 తీవ్రతతో భూకంపం

కొజుషిమాతో సహా జపాన్ దీవులను 5.9 తీవ్రతతో అనేక భూకంపాలతో గడగడలాడాయి. జపాన్ భూకంప తీవ్రత స్కేల్‌లో మొదటి కొలత 3గా ఉంది. ప్రారంభ భూకంపం కేంద్రం హచిజోజిమా ద్వీపానికి పక్కనే ఉన్న సముద్రంలో ఉంది. తరువాత కూడా భూకంపాలు సంభవించాయి. కాగా సునామీ హెచ్చరికలు జారీ చేయలేదు.

## గాజా స్ట్రిప్‌లో నిశబ్దం!

### ఐదురోజుల తరువాత కాల్పుల విరమణ



కాల్పుల విరమణ కారణంగా గాజా స్ట్రిప్‌లో ఐదు రోజులపాటు రాకెట్లు ప్రయోగించిన తర్వాత ప్రశాంతత ఏర్పడింది. పాలస్తీనియన్లలో అశాంతి, ఆగ్రహం ప్రస్ఫుటంగా కనిపిస్తోంది. ఇజ్రాయెల్‌లో 33 మంది పాలస్తీనియన్లు , ఇద్దరు వ్యక్తులను చంపిన ఐదు రోజుల ఘర్షణల తరువాత ఆదివారం గాజా స్ట్రిప్‌లో ఇజ్రాయెల్ దళాలు, మిలిటెంట్ల మధ్య కాల్పుల విరమణ జరిగింది. మునుపటి రాకెట్ ప్రయోగాలకు ప్రతిస్పందనగా ఇస్లామిక్ జిహాద్ మిలిటెంట్ గ్రూప్‌కు చెందిన ముగ్గురు అగ్ర కమాండర్‌లను ఇజ్రాయెల్ జెట్‌లు మంగళవారం హతమార్చడంతో తాజా రౌండ్ గాజా పోరాటం ప్రారంభమైంది. ఆ హత్యలు మిలిటెంట్ అగ్నిప్రమాదానికి దారితీశాయి. ఈజిప్ట మధ్యవర్తిత్వ కాల్పుల విరమణ శనివారం చివరిలో పట్టుకునే వరకు మంటలు ఈ ప్రాంతాన్ని మరో సంపూర్ణ యుద్ధంలోకి లాగుతాయని బెదిరించింది.ఈ ప్రశాంతత గాజాలోని 2 మిలియన్ల ప్రజలకు ఇటీవలి రోజుల్లో ఎక్కువగా బాంబు ఆశ్రయాలకు పరిమితమైన వందల వేల మంది ఇజ్రాయెల్‌లకు ఉపశమనం కలిగించినట్లు తాత్కాలికంగా కనిపించినప్పటికీ, అసలు సమస్యను ఈ కాల్పుల విరమణ పరిష్కారించదు.

## సైనిక మద్దతు పార్టీలకు బైబై

థాయ్‌లాండ్‌లోని ప్రతిపక్షం సైన్యంతో పొత్తు పెట్టుకున్న పార్టీలను ఓడించి, దాదాపు దశాబ్దం పాటు కొనసాగిన సంప్రదాయవాద, సైన్యం మద్దతుతో కూడిన పాలనకు ముగింపు పలికే ప్రయత్నంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంపై డీల్ మేకింగ్‌కు వేదికైంది. లిబరల్ మూవ్ ఫార్వర్డ్ పార్టీ, పాపులిస్ట్ ఫ్యూ థాయ్ పార్టీ 99% ఓట్లను లెక్కించడంతో చాలా దూరంగా ఉన్నాయి. అయితే అది 2014 తిరుగుబాటు తర్వాత సైన్యం రాసిన పార్లమెంటరీ నిబంధనలతో తదుపరి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ఖచ్చితంగా చెప్పలేము.